తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



సంపుటి:02 సంచిక :236 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 09 సోమవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur


## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి : ఏక్‌నాథ్ షిండే

తెలుగు వెలుగు ప్రతినిధి

మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు.గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార్ఖండ్‌అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు.లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.



## రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై శాసనసభలో

# ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్



తెలుగు వెలుగు ప్రతినిధి

తెలంగాణలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు.తెలంగాణలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పకుండా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల విషయంలో బలంగా వాణిని వినిపించాలని కేసీఆర్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయరంగంలో దుర్భర పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలు నెరవేర్చక, నిలబెట్టుకోకపోయిందన్నారు.అరకొరగా రుణమాఫీ చేసి.. రైతుభరోసా అనేది ఇంత వరకు లేకుండా చేసి.. కొనుగోలు కేంద్రాలు సరిగా నడపలేని పరిస్థితిపై, బోనస్ ఇవ్వకుండానే ఏదో చేసినట్లుగా నటిస్తూ.. ఇవాళ రైతులను దగా చేసి విజయోత్సవాల పేరిట మరొకసారి వారిని అవమానం పాలు చేస్తున్న వైనంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులందరికీ బీఆర్ఎస్ తరపున మేం చెప్పేది ఒక్కటేనని.. మీ గొంతుగా శాసనసభలో, మండలిలో ప్రభుత్వాన్ని అన్ని విషయాల్లో నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్‌తో పాటు రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని మీకు హామీ ఇస్తున్నామన్నారు.

వివరాలు 2లో

## 'మమతా బెనర్జీ సమర్థురాలు'.. 'ఇండియా' బ్లాక్ లీడర్‌గా శరద్ పవార్ మద్దతు

ముంబై:తెలుగు వెలుగు ప్రతినిధి



ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నాయని చెప్పారు. 'దేశంలో సమర్థ నాయకురాలు. కూటమికి నాయకత్వం గురించి చెప్పే హక్కు ఆమెకు ఉంది. ఆమె పార్లమెంటుకు పంపిన ఎంపీలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నవారు' అని అన్నారు.కాగా, హర్యానా, జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ దీనిపై ఇటీవల స్పందించారు. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహించడానికి సుముఖత వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష ఫ్రంట్‌ను నడిపే బాధ్యతను కూడా తాను నిర్వహించగలనని మీడియాతో అన్నారు.

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

- తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
- విజయోత్సవాలు చేసుకుంటున్న కాంగ్రెస్
- చార్జిషీట్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ
- చార్జిషీట్ విడుదల చేసి ప్రభుత్వాన్ని ఏకిపారేసిన హరీశ్ రావు



తెలుగు వెలుగు ప్రతినిధి

తమ ఏడాది పాలనపై ఓవైపు అధికార కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటుంటే విపక్ష బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ చార్జిషీట్లు విడుదల చేస్తున్నాయి. తాజాగా, బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు కూడా రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు.

వివరాలు 2లో

### అది తెలంగాణ తల్లి విగ్రహం కాదు...

## కాంగ్రెస్ మాత విగ్రహం:

ఈ నెల 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం

ఆ విగ్రహం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పెట్టుకుంటే బాగుంటుందన్న జగదీశ్ రెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి



తెలంగాణ అధికార పక్షం కాంగ్రెస్ పార్టీ డిసెంబరు 9న రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సమాయత్తమవుతుండగా... విపక్ష బీఆర్ఎస్ మాటల దాడికి దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహం కాదని... అది కాంగ్రెస్ మాత విగ్రహం అని బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి విమర్శించారు.ఈ విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని... కావాలంటే ఆ విగ్రహాన్ని మీ పార్టీ ఆఫీసులో పెట్టుకోండి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ ఉద్యమకారులు, సాంస్కృతికవాదులు, శిల్పులు, అన్ని వర్గాల ప్రజల ఆలోచనల మేరకు నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్టు జగదీశ్ రెడ్డి తెలిపారు. ఎవరైనా సరే తల్లి గొప్పగా, గౌరవంగా,

వివరాలు 2లో

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో

## కేసీఆర్ భేటీ

తెలుగు వెలుగు ప్రతినిధి



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం ప్రారంభమైంది. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో కొనసాగుతున్న ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ప్రజాప్రతినిధులకు

వివరాలు 2లో

### బీజేపీ తీరు దేశాన్ని

## ఇబ్బందుల్లో పడేసేలా ఉంది : శశిథరూర్

తెలుగు వెలుగు ప్రతినిధి



అమెరికా ప్రధాని మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. అమెరికాపై బీజేపీ చేసిన ఆరోపణలు ఆ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియజేస్తున్నాయని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు.బీజేపీకి ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే ఏమిటో అర్థం కావడంలేదనే సంగతి స్పష్టమవుతోందని, వారు పూర్తిగా చిల్లర రాజకీయాల్లో కూరుకుపోయారని శశిథరూర్ మండిపడ్డారు. బీజేపీ నేతల దగ్గర ఇతర దేశాలతో సత్సంబంధాలను కొనసాగించే లక్షణాలు లేవని విమర్శించారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## తెలంగాణకు దారిదీపం.. కేసీఆర్ దీక్ష

ఎక్కడి నుంచి వస్తున్నామో తెలియకపోతే, ఎటుపోవాలో కూడా అర్థం కాదు. చరిత్ర చదవకుండా, భవిష్యత్తును నిర్మించలేం. గతం తెలుసుకోకుండా, గమ్యాన్ని నిర్ణయించుకోలేం. అందుకే, ప్రతి జాతి తన ఘనమైన గత వైభవాన్ని, పోరాటాలను, త్యాగాలను, విజయాలను, కథగానో, పాటగానో ఏదో ఒక కళారూపంలో నిత్యం గానం చేస్తూనే తర్వాతి తరాలకు అందిస్తూ ఉంటుంది. వీరులను, వీరగాథలను, వీరోచిత యుద్ధాలను నిత్యం స్మరించుకుంటూ ప్రతి దేశం, ప్రతి జాతి తన ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఉడుకు నెత్తురుతో ఉన్న నూతన యువతకు పౌరుషాన్ని నూరిపోస్తూనే ఉంటుంది. పురాణేతిహాసాలు, ఒగ్గు కథలు, బుర్రకథలు, యక్షగానాలు, బతుకమ్మ పాటలు, నృత్యరూపాలు, చిత్రకళలు, చరిత్ర పాఠాలు, శిలాశాసనాలు ఎన్నెన్నో రకాలుగా ఘనమైన గతాన్ని, సంస్కృతిని, మహనీయులను, వైతాళికులను యాది చేసుకుంటూ ఉంటాం. ఏ జాతి అయితే తన చరిత్రను విస్మరిస్తుందో, ఆ జాతి పరాయి పెత్తనంలో బానిసగా మగ్గిపోతుంది. ఒక ప్రాంతాన్నో, ఒక దేశాన్నో ఓడించి వశం చేసుకున్న విజేతలు పరాజితుల చరిత్రను చెరిపేస్తారు.

'మీకు చరిత్ర లేదు, సంస్కృతి లేదు, మేం అధికులం, మీరు అల్పులు' అని మానసికంగా లొంగదీసుకునే ప్రయత్నం చేస్తారు.బ్రిటిష్ వాళ్ల నుంచి, సమైక్యాంధ్ర శక్తుల దాకా అదే పనిచేశాయి. స్పార్టకస్, గాంధీనో, మార్టిన్ లూథరో, మండేలానో.. ఎవరో ఒక యోధుడు మళ్లీ ఆ జాతిని మేల్కొల్పి విముక్తి చేయాల్సి వస్తుంది. ప్రతి జాతికి, ప్రతి దేశానికి, ప్రతి ప్రాంతానికి ఒక కథ ఉంటుంది. ఆ కథలో కథా నాయకులు, ప్రతినాయకులు, త్యాగాలు, విద్రోహాలు, విజయాలు, గుణపాఠాలు ఉంటాయి.రేపటి తరానికి ఆ కథను, గాథను నరనరాన ఎక్కించాలి. లేకపోతే, ఆ జాతి మళ్లా పరాయి దండయాత్రలోనే ఓడిపోయే ప్రమాదం ఉంటుంది.

తెలంగాణ తెలుసుకోవాల్సిన వీరోచిత ఘట్టం ఇది. మన జాతికి మహత్తరమైన పోరాటాల చరిత్ర ఉన్నది. ప్రపంచానికే పాఠాలు నేర్పిన ఉజ్వల ఉద్యమ గాథ ఉన్నది. స్వరాజ్య సమరాన్ని మించిన సముజ్వల సన్నివేశాలను సృష్టించి సంకెళ్లను తెంచుకున్న విజయం ఉంది. కుట్రలను, కుతంత్రాలను ఛేదించి, యావత్ జాతిని ఏకతాటిపై నడిపించి శాంతియుత పంథాలో వ్యూహాలు, ఎత్తుగడలు రచించి, ఉక్కు సంకల్పంతో, చెక్కు చెదరని నిబద్ధతతో గమ్యాన్ని ముద్దాడిన నాయకుడు ఉన్నాడు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో దండియాత్ర, సహాయ నిరాకరణ.. ఇంకెన్నో పోరాట ఘట్టాలు ఉన్నట్టే.. మలిదశ తెలంగాణ పోరాటంలోనూ మహోజ్వల సందర్భాలు చాలా ఉన్నాయి. అట్లాంటి అద్భుత ఘట్టాల్లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఒక పతాక సన్నివేశం. పరమోత్కృష్ట దృశ్యం.

ఒకసారి ఆదమరిచి అప్రమత్తత లేకుండా ఒక పొరపాటు చేస్తే అరువై ఏండ్లు తెలంగాణ అరిగోస పడ్డది. మూడు తరాలు పీడనకు బలికావాల్సి వచ్చింది. అందుకే.. తెలంగాణ వచ్చింది కదా ఇంకెందుకు ఉద్యమ యాది? మళ్లా ఎందుకు పోరాట చరిత్ర? అనుకుంటే పెద్ద పొరపాటవుతుంది. స్వాతంత్ర్యం సాధించడం ఎంత ముఖ్యమో, దాన్ని నిలబెట్టుకోవడమూ అంతే ముఖ్యం. ఒక తరానికి ఆత్మగౌరవ పోరాటం నేర్పి కేసీఆర్ విముక్తి ఎట్లా సాధించాడో రేపటి తరానికి తెలియాలి. నిన్నటి పోరాటంలో హీరోలు ఎవరో, విలన్లు ఎవరో, శిఖండులు ఎవరో, ఎవరి పాత్ర ఏందో తెలిస్తేనే కదా ఈ జనరేషన్ జాగ్రత్తలు నేర్చుకుంటది. శత్రువు ఎప్పుడూ కుట్రలు చేస్తూనే ఉంటాడు. తెలంగాణ ఏర్పాటుతో నష్టపోయిన శక్తులు మళ్లా ఏవో రూపంలో పెత్తనం కోసం ఆరాట పడుతూనే ఉంటాయి. జాగ్రత్తగా గమనించండి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోగానే నిన్నటిదాకా అణగిమణగి ఉన్న కొన్ని శక్తులు ఎట్లా రెచ్చిపోతున్నాయో చూడండి. సమైక్యాంధ్ర నాయకుల సంచులు మోసిన తెలంగాణ ద్రోహులు మన అస్తిత్వంపై ఎట్లా ఎటాక్ చేస్తున్నారో గ్రహించండి.

### తెలంగాణ అస్తిత్వంపై దాడి మొదలైంది..

సోనియమ్మ లేకపోతే తెలంగాణ అడుక్కుతినేదని అహంకారంతో వాగుతున్నడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి. సోనియాగాంధీ దయా దాక్షిణ్యాలు, భిక్ష వల్లే తెలంగాణ వచ్చిందని తెలంగాణ ప్రజా పోరాటాన్ని కించపరుస్తున్నారు. ఒక గుజరాతీ వచ్చి విడిపించాడు. ఇంకో గుజరాతీ వచ్చి అభివృద్ధి నేర్పిస్తున్నాడంటూ బీజేపీ నేతలు అంటున్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి.. మలిదశ ఉద్యమాన్ని మొత్తం అవమానించేలా నోరు పారేసుకుంటున్నారు. గుజరాత్ గులాంలు ఒక పక్క, ఢిల్లీ కీలుబొమ్మలు ఇంకో పక్క. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి వీళ్లతో ప్రమాదం పొంచి ఉన్నది.తెలంగాణ ఆనవాళ్లు చెరిపేస్తున్నారు. ఉద్యమంపై గన్ను ఎక్కుపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తానని రెచ్చిపోతున్నడు. ఆయన చెరిపేయాలని చూస్తున్నది కేసీఆర్ ఆనవాళ్లను కాదు, తెలంగాణ ఆనవాళ్లను. అందుకే, తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చార్మినార్‌లను తొలగించాలనే దుర్మార్గమైన ఆలోచన చేశాడు. ఉద్యమం ఉద్భవించి.. తెలంగాణ జాతి ప్రణమిల్లే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశాడు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి స్థానాన్ని కబ్జాపెట్టి రాహుల్‌గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టుకున్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు.. ఉద్యమ నినాదమే కాదని నీల్గుతున్నాడు. ఇవేవీ.. మామూలుగా తీసుకోవాల్సిన విషయాలు కానేకావు. ఆత్మగౌరవం, అస్తిత్వం అస్మిత ప్రమాదంలో పడుతున్నప్పుడు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేయకపోతే తప్పు చేసినవాళ్లమవుతాం. స్వీయ రాజకీయ అస్తిత్వం లేకపోతే.. ప్రస్తుత పార్లమెంట్‌లో మన గళం వినిపించేవాడే లేడు. తెలంగాణ ప్రయోజనాల కోసం పట్టుబట్టే వాడే లేడు. అందుకే, ఈ దీక్షా దివస్ జరుపుకొని పద్నాలుగేండ్ల పోరాట చరిత్రను మననం చేసుకుంటున్నాం. ఈ తరంలోనూ ఆత్మగౌరవ స్ఫూర్తిని రగిలించేందుకు ఇలాంటి దీక్షాదివస్ జరపడం అనివార్యం.

### ద్రోహాల కాంగ్రెస్

కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్‌కు జీవగంజి పోసింది కేసీఆర్. 2004లో పొత్తు లేకపోతే కాంగ్రెస్ బతికే పరిస్థితే లేదు. తెలంగాణ ఇస్తామని మాట తప్పి పదేండ్లు గోస పుచ్చు కుంది కాంగ్రెస్. వందల మంది తెలంగాణ బిడ్డలను బలితీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వెన్నెముక లేని సన్నాసులు. సమైక్యాంధ్ర లీడర్లకు సంచులు మోసిన థర్డ్ గ్రేడ్ బాపతు. పదవుల కోసం పెదవులు మూసుకున్నారు. రాజశేఖర్‌రెడ్డి వికటాట్టహాసం చేస్తున్నప్పుడు తెలంగాణ సోయి లేకుండా, కిమ్మనకుండా, అక్కడే పడి ఉన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వనని కిరణ్‌కుమార్‌రెడ్డి నిండుసభలో అన్నప్పుడు నోరెత్తలేదు. రాజీనామాలు చేయాల్సి వచ్చిన ప్రతి సందర్భంలో పారిపోయారు. 1956లో ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్. 1969లో 369 మందిని కాల్చి చంపింది.

## రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

మొదటి పేజీ తరువాయి

### గురుకులాల ఎదుకు నీరుగారిపోతున్నయ్..

రాష్ట్రంలోని గురుకులాల్లో ఈ రోజు అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కావొచ్చు. ఆ పిల్లలందరినీ ప్రభుత్వమే తల్లీ తండ్రి అయి వారి ఆలనపాలన చూసుకుంటుందని ఆ తల్లిదండ్రులు భావిస్తారు. ఈ రోజు హాస్టల్స్‌లో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులను గురుకుల బాట ద్వారా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వెలుగులోకి తీసుకువచ్చింది. ఆర్ఎస్ ప్రవీణ్ నాయకత్వంలోని కమిటీ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు అధ్యయన రిపోర్టును సమర్పించింది.గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి, సంక్షేమశాఖ మంత్రిగా పని చేసిన జగదీశ్‌రెడ్డి వారంతా తమ ఆలోచనలు, ఆ నాటి పరిస్థితులు.. ఆ రోజుల్లో ఎంత బాగా నడిచింది.. ఈ రోజు గురుకులాలు ఎందుకు నీరుగారిపోతున్నయో వివరించారని కేటీఆర్ తెలిపారు. గురుకులాలు ఆనాడు ఎంత చక్కగా నడిచాయో.. ఏ రకంగా విస్తరించాయో అవన్నీ ప్రజల కండ్ల ముందే ఉన్నయ్. వాటిని సంస్కారవంతంగా నడిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసీఆర్ సూచించారన్నారు. తప్పకుండా అక్కడ నెలకొన్న పరిస్థితులను కళ్లకుకట్టినట్లు.. అవసరమైతే ఫొటోలు, ఆధారాలు, వివరాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కేసీఆర్ ఆదేశించారని.. తప్పకుండా మరో కార్యక్రమంగా తీసుకుంటామన్నారు.

### నిర్బంధకాండపై ప్రశ్నిస్తాం..

రాష్ట్రంలో దౌర్జన్యకాండ జరుగుతుందని.. అది కొడంగల్ నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్, ఇతర ప్రాంతాల్లో కావొచ్చని.. ఏ రకంగా ప్రభుత్వం ధౌర్జన్యంగా ఈ రోజు దళితులు, గిరిజనులపై దాడి చేస్తూ వారిని హింసిస్తుందని.. కేసులు పెట్టి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నదో తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఒకవైపు హైదరాబాద్ ఫార్మా సిటీ పేరిట 14వేల ఎకరాలు సేకరించి మీ చేతులో పెట్టిన తర్వాత.. హైకోర్టులోనేమో ఫార్మాసిటీ ఉంటదని చెప్పి.. మళ్లీ 20 ఫార్మా విలేజ్‌లకు తెరలేపుతున్నారని ప్రశ్న తప్పకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. తప్పకుండా దళిత, గిరిజన, బలహీన వర్గాల రైతులు, సన్న, చిన్నకారు రైతులందరికి అండగా నిలబడి గట్టిగా మాట్లాడుతామన్నారు.మా నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డితో సహా 40 మంది రైతులు జైల్లలో ఉన్నారని.. వారిని తక్షణమే విడుదల చేయాలని..భేషరతుగా క్షమాపణలు చెప్పి ఆ కేసులు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. మా నాయకులు, శాసనసభలు, మండలి సభ్యులపై ఎక్కడికక్కడ వారి హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. మా నాయకురాలు కోవ లక్ష్మి సొంత నియోజకవర్గంలో ఓ అమ్మాయి గురుకుల పాఠశాలలో చనిపోతే పరామర్శకు బయలుదేరితో వారిని హౌస్ అరెస్ట్ చేశారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని మూడు నాలుగు సార్లు హౌస్ అరెస్ట్ చేశారని.. దళితుల కోసం దళితబంధుపై మాట్లాడిన పాపానికి హౌస్ అరెస్ట్ చేశారన్నారు. ఇలా ఎక్కడికక్కడ రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధ కాండ జరుగుతుందని.. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై నిలదీస్తామని స్పష్టం చేశారు.

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ పాలన రైతుల సంక్షేమానికి రాహుకాలం అని, వ్యవసాయానికి గ్రహణం అని అభివర్ణించారు. అధికారంలోకి రాగానే రుణమాఫీపై మొదటి సంతకం పెడతానని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీని నిలుపుకోలేదని ఆరోపించారు. కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి నాలుగు కోట్ల ప్రజలను మోసం చేయగలిగినోడికి... మూడు కోట్ల దేవతలను మోసం చేయడం పెద్ద విషయమా? అని హరీశ్ రావు విమర్శించారు."బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎంత ధాన్యం పండిందన్నది దాచినా దాగని సత్యం. 2014-15లో 68 లక్షల టన్నుల వరి పండితే... 2023-24లో 1.68 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండింది. 2014-15లో 1.31 కోట్ల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం... 2023-24 నాటికి 2.22 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఇదంతా ఎవరి వల్ల సాధ్యమైందో రేవంత్ రెడ్డి చెప్పాలి" అని నిలదీశారు.కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని రంగం అంటూ లేదని, విద్యార్థుల నుంచి అవ్వా తాత వరకు అన్ని వర్గాల వారిని రోడ్ల మీదికి తెచ్చిన గొప్పదనం రేవంత్ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి అక్కడ కూడా తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నాడని, ఆయన మాట్లాడిన భాషకు అర్థం ఏమిటో ఆ దేవుడికే తెలియాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.రేవంత్ ఊసరవెల్లిలా రంగులు మార్చుతాడని, లగచర్ల రైతుల దెబ్బకు భయపడి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాటమార్చుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఉపాధి కల్పనపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే... కేటీఆర్ చెప్పినట్టు కల్వకుర్తిలో ఆయనకున్న 500 ఎకరాలను ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.

## సిరియా అధ్యక్షుడు అసద్ దుర్మరణం..

### విమానాన్ని కూల్చేసిన రెబల్స్..!

తెలుగు వెలుగు ప్రతినిధి

సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మరణించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న విమానాన్ని తిరుగుబాటుదారులు కూల్చివేసినట్లు సమాచారం. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో కలిసి రాజధాని డమాస్కస్ నుంచి బయలుదేరిన కొంతసేపటి ఆ విమానం జాడ లేకుండా పోయింది. దాంతో రెబల్సే దాన్ని కూల్చివేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సిరియాలో ప్రభుత్వ, ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదార్ల కారణంగా గత 15 ఏళ్ల నుంచి రణరంగాన్ని తలపిస్తున్నది. రెండు వైపుల నుంచి భారీ సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. ఒకరిపై ఒకరు బాంబు దాడులు చేసుకుంటుండటంతో పెద్ద సంఖ్యలో అమాయక ప్రజలు కూడా మరణించారు. దేశమంతా రావణకాష్టంలా మారింది. సిరియా రాజధాని డమాస్కస్‌పై రెబల్స్ పట్టుబిగించడంతో అధ్యక్షుడు అసద్ కుటుంబంతో సహా పారిపోయేందుకు ప్రయత్నించి ప్రమాదం బారిన పడినట్లు తెలుస్తున్నది.



## హైదరాబాద్‌లో అలరించిన ఎయిర్ షో..

### హుస్సేన్‌సాగర్‌పై అద్భుత విన్యాసాలు..

తెలుగు వెలుగు ప్రతినిధి



హైదరాబాద్ లో నిర్వహించిన ఎయిర్ షో అలరించింది. హుస్సేన్ సాగర్ పై భారత వాయుసేన కు చెందిన సుశిక్షిత పైలట్‌లు విమానాలతో చేసిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. సూర్యకిరణ్ విమానాల తో ఈ విన్యాసాలు నిర్వహించారు. ఈ ఎయిర్ షోను వీక్షించేందుకు జనం భారీ సంఖ్యలో తరలివచ్చారు.ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ ఎయిర్ షోను నిర్వహించారు. సెక్రెటేరియట్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తదితరులు ఈ ఎయిర్ షోను తిలకించారు. విమానాలతో పైలట్‌లు ఆకాశంలో రంగురంగుల సింబల్స్ వేశారు. రెండు విమానాలతో వేసిన లవ్ సింబల్ ప్రత్యేక ఆకర్షణగా చెప్పవచ్చు. మొత్తం 15 సూర్యకిరణ్ విమానాలను ఈ ఎయిర్ షోకు ఉపయోగించారు.

## అది తెలంగాణ తల్లి విగ్రహం కాదు... కాంగ్రెస్ మాత విగ్రహం:

మొదటి పేజీ తరువాయి

ఉన్నతంగా ఉండాలని కోరుకుంటారని... మనం పేదలమా, ఉన్నవాళ్లమా అని కాదు... ఎవరి అమ్మ వాళ్లకు గొప్ప అని స్పష్టం చేశారు. ఆ తల్లి ఉన్నతంగా ఉండాలని, ఆ తల్లి తలపై కిరీటం ఉండాలని కోరుకుంటామని వివరించారు. "ఆ అమ్మ మనల్ని కని, గొప్పవాళ్లను చేసినందుకు గుర్తుగా ఆ కిరీటం ఉండాలని కోరుకుంటాం. కానీ ఇవాళ మీరు పెట్టుకుంటున్నది మీ కాంగ్రెస్ తల్లి విగ్రహం మాత్రమే. కాబట్టి ఆ విగ్రహాన్ని మీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే పెట్టుకోండి. అంతేతప్ప, ప్రజల ఆస్తి అయిన సెక్రటేరియట్ లో ఆ విగ్రహం పెట్టడానికి వీల్లేదు. ఆ కార్యక్రమం కాంగ్రెస్ మాత విగ్రహావిష్కరణగానే భావిస్తున్నాం. ప్రజలు కూడా అలాగే భావిస్తారని అనుకుంటున్నాం" అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ

మొదటి పేజీ తరువాయి

దిశానిర్దేశం చేస్తున్నారు.ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఆయా వర్గా ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ వేదికగా ఎత్తిచూపేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. హైడ్రా, లగచర్ల ఉదంతాలతో దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్ఠ ఏ విధంగా మసకబారుతున్నది? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై ప్రజల ఎదురుచూపు, నిరసన వంటి అంశాలను సభ దృష్టికి తేవడానికి ఏయే చర్యలు తీసుకోవాలి? వంటి అంశాలపై కేసీఆర్ మార్గనిర్దేశం చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది.

## బీజేపీ తీరు దేశాన్ని ఇబ్బందుల్లో పడేసేలా ఉంది :

మొదటి పేజీ తరువాయి

బీజేపీ నేతలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కీలక దేశాలతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మన దేశానికి ఇబ్బందికరమని చెప్పారు.భారత దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అమెరికాలోని కొన్ని శక్తులు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో కుమ్మక్కయ్యాయని ఇటీవల బీజేపీ ఆరోపించింది. దీనిపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. బీజేపీ నుంచి ఇలాంటి ఆరోపణలు రావడం శోచనీయమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛగా తమ దేశం మారుపేరుగా ఉందని తెలిపింది.

## మహారాష్ట్ర స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్..

తెలుగు వెలుగు ప్రతినిధి



మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, చంద్రకాంత్ పాటిల్ సమక్షంలో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. షెడ్యూల్ ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో రేపు స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. రేపు మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. కాగా ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా.. షిండే, అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

## వనపర్తి జిల్లాలో రూ. 136 కోట్ల అభివృద్ధి పనులకు

# శంఖుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన

### -రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 8**

**తెలుగు వెలుగు న్యూస్**

ఆదివారం ఉదయం నుంచి నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వనపర్తి జిల్లాలో రూ.136 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. పెద్దమందడి మండల కేంద్రం నుండి జాతీయ రహదారి 44 కు వెళ్ళే మోజర్ల వద్ద 3/0-2 కి.మీ వద్ద రూ. 6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. వనపర్తి పట్టణానికి తాగునీరు అందించేందుకు రూ. 1.76 కోట్ల వ్యయంతో 5 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. పట్టణంలోని 5, 18, 19, 20, 21 వ వార్డుల్లో రూ. 50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న సి.సి. రోడ్ల నిర్మాణానికి ఇందిరా కాలనిలో శంకుస్థాపన చేశారు. బుడగ జంగాల కాలనీలో రూ . 70 కోట్ల అంచనా వ్యయంతో అమృత్ 2.0 పథకం కింద వనపర్తి పట్టణానికి నీటి సరఫరా అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన రూ. 4 కోట్లతో నూతనంగా మహిళా ఉద్యోగుల వసతి గృహ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. మెడికల్ కాలేజ్ ప్రక్కన రూపాయలు 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేశారు. రూ. 1.10 కోట్ల వ్యయంతో పట్టణంలోని గ్రంథాలయం పై అంతస్తు భవన నిర్మాణము మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రంధాలయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగా అమర వీరులు, ప్రజలు ఏ లక్ష్యం కొరకు అయితే తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యము గత పది సంవత్సరాల్లో నెరవేరలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దర్శన భాగ్యం ఎవరికి కలిగేది కాదని తెలిపారు. ఈప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రగతి భవన్ కు ముళ్ళకంచెలు తొలగించి ఎవరైనా సరే ముఖ్యమంత్రితో కలిసే అవకాశాన్ని కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ ఆది వారం వనపర్తి జిల్లాలో 136 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 21న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో దాదాపు 200 కోట్ల యం.ఎస్.యం.ఈ. రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు మెగా రుణమేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం ఇచ్చేందుకు యునైటెడ్ ఇండియా వారు ఒప్పందం చేసుకున్నారని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు తుడి మెఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను ఏ శాసనసభ్యులు అభివృద్ధి చేయని విధంగా అభివృద్ధి చేస్తున్నానని ఈ ఒక్కరోజే దాదాపు 136 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు అమృత్ 2.0 పథకం కింద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో అభివృద్ధి చేసిన పనులకు ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి కార్యనిర్వాక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పి మహేష్ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ వనపర్తి నంద్యాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పి కృష్ణ, ఇతర ప్రజా ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు.





## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలి

### - బంజారా సేవాలాల్ సాంఘ్

### ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్

**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి డిసెంబర్ 08**

నారాయణఖేడ్ మండల్ కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో రాజు నాయక్ మాట్లాడుతూ బంజారా సేవాలాల్ సంఘ ముఖ్య నాయకులు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఫిబ్రవరి 15న ఉంది కావున సేవాలాల్ మహారాజ్ జన్మదినం ఫిబ్రవరి 15తేది నాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపినారు భారత దేశంలో బంజారా సమాజం 15 కోట్ల జనాభా ఉంది గనుక వారి యొక్క మనోభావాలను గౌరవించి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పత్రిక విలేకరుల సమావేశంలో కోరినారు సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని ఈ దేశం కోసం హిందూ ధర్మం కోసం త్యాగం చేయడం జరిగింది వారి పరంపరమే రామ్ రామ్ మహారాజ్ అఖండ బాలు బ్రహ్మచారిగా యావత్ భారతదేశం అంతా తిరుగుతూ బంజారాలను చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మతమార్పిడిలను అరికట్టాలని బాల్య వివాలను అరికట్టాలని మూడో నమ్మకాలని విడాలని రామ్ రావ్ మహారాజ్ తాండ తాండకు వెల్లి సేవాలాల్ మహారాజ్ యొక్క గొప్పతనాన్ని సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గనిర్దేశం లో నడవాలి తెలిపారు కావున ఈ పార్లమెంట్ సమావేశంలో సేవాలాల్ మహారాజ్ యొక్క సెలవుదినాన్ని బిల్లు ప్రవేశ పెట్టి సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సులదినంగా ప్రకటించాలని డిమాండ్ చేసినారు ఇట్టి కార్యక్రమంలో డిఎస్టి తండా తాజా మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ లక్ష్మణ్ చౌహాన్ మోహన్ నాయక్ హనుమంతు సోమ్ లాల్ నాయక్ తదితరుల పాల్గోన్నారు



## కుంగ్ ఫు లో విద్యార్థుల ప్రతిభ

**తెలుగు వెలుగు.ప్రతినిధి.**

రాయికల్. డిసెంబర్ 8.రాయికల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు లక్షెట్టిపేటలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కనుక అఖిరణండ, యశోద సాహిత్య, స్తంభం నిత్య, పెరుమాల్ల విహారి...నలుగురు బంగారు పతకాలు సాధించగా, పెరుమాల్ల విశ్వశ్రీ వెండి పతకాన్ని సాధించింది. పతకాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు. మాస్టర్ కనుక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధి రూ.360.02 కోట్లు మంజూరు చేయించా

### ఏడాది పాలనపై ప్రగతి నివేదిక విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**కరీంనగర్ డిసెంబర్ 8**

మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వివిధ శాఖల ద్వారా 360 కోట్ల 2 లక్షల 80వేల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రగతి నివేదికను ఆదివారం పత్రికలకు విడుదల చేశారు.

**ఎల్ఓసీల కింద రూ. 3.06 కోట్లు**

ఎల్.ఓ.సీల కింద మానకొండూర్ మండలానికి రూ.63 లక్షలు, తిమ్మాపూర్ మండలానికి 34 లక్షల 65 వేలు, శంకరపట్నం మండలానికి 69 లక్షల 10వేలు, గన్నేరువరం మండలానికి 9 లక్షల 50వేలు, బెజ్జంకి మండలానికి 43 వేలు, ఇల్లంతకుంట మండలానికి 69లక్షల 28వేల రూపాయలు, ఇతర మండలాల చెందిన వారికి 17లక్షల 50వేల రూపాయలు వెరసి 3కోట్ల 6 లక్షల 5వేల రూపాయల నిధులు మంజూరు కాగా, లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశామని ఎమ్మెల్యే వివరించారు.

**సీఎంఆర్ఎఫ్ కింద రూ.7.30 కోట్లు**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మానకొండూర్ మండలానికి 1,60,85,500 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 1,34,85,500, శంకరపట్నం మండలానికి 1,01,80,000, గన్నేరువరం మండలానికి 46,14,500, బెజ్జంకి మండలానికి 46,14,500, ఇల్లంతకుంట మండలానికి 1,20,54,000, ఇతర మండలాల వారికి 1,20,54,000 వెరసి మొత్తం నియోజకవర్గానికి 7కోట్ల 30 లక్షల 88వేల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.

**కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కింద రూ. 5.37 కోట్లు**

కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ కింద మానకొండూర్ మండలానికి 1,71,19,836 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 1,14,13,224, శంకరపట్నం మండలానికి 74,08,854 గన్నేరువరం మండలానికి 83,09,628, బెజ్జంకి మండలానికి 50,05,800, ఇల్లంతకుంట మండలానికి 45,05,220 రూపాయలు మొత్తం నియోజకవర్గానికి 5కోట్ల 37 లక్షల 62వేల 292 రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.

**ఇతర నిధుల నుంచి రూ. 123.11 కోట్లు**



ఇతర నిధుల నుంచి మానకొండూర్ మండలానికి 13,03,90,000 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 7,61,50,000, శంకరపట్నం మండలానికి 5,92,50,000 గన్నేరువరం మండలానికి 81,29,70,000,బెజ్జంకి మండలానికి 7,51,75,000 ఇల్లంతకుంట మండలానికి 7,72,25,000 రూపాయలు వెరసి మొత్తం నియోజకవర్గానికి 123 కోట్ల 11 లక్షల 60వేల రూపాయలు మంజూరయ్యాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కు రూ.220 కోట్లు**

తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కోసం 220 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అంతేకాకుండా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించి 81 కాంపోనెంట్స్ కు 79,26,000 రూపాయలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కింద 58 పాఠశాలలకు 37,40,028 రూపాయులు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.

## హుజురాబాద్ విశ్వ ప్రగతి విద్యాలయం

# తిరిగి తెరిపించండి..!

### మా పిల్లల భవిష్యత్తును కాపాడండి....

### తల్లితండ్రుల ఆవేదన..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ లో గల విశ్వ ప్రగతి విద్యాలయం పాఠశాల లో , గత కొన్ని సంవత్సరాలుగా తమ పిల్లలు చదువుతున్నారని.,కొన్ని కారణాల దృష్ట్యా ఆ పాఠశాలను మూసివేస్తున్నట్టు ఎం.ఈ.ఓ ఆదేశాలు ఇవ్వడంతో పాఠశాల యాజమాన్యం ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లడంతో, వారు ఆందోళనకు గుర్తైనారు ఇలా పాఠశాలను మధ్యంతరంగా తీసివేయడం వలన అకాడమిక్ ఇయర్ చివరి రోజులు కావడంతో తమ పిల్లల్ని వేరొక పాఠశాలలో చేర్పించిన అక్కడున్నటువంటి సిలబస్, వాతావరణ పరిస్థితులకు, వారు త్వరగా అలవాటు పడటం జరగక, కొత్త ఉపాధ్యాయులు పిల్లలతో ఇమడలేక ఇబ్బందులకు గురి అయ్యే ప్రమాదం ఉన్నదని కావున మా పిల్లల భవిష్యత్తు పట్ల దయవుంచి ఈ మిగిలిన అకాడమిక్ ఇయర్ ముగిసే వరకు విశ్వ ప్రగతి పాఠశాలను కొనసాగించాలని,అధికారులకు తెలపాలని కోరారు.ఈ పాఠశాలలో సుమారుగా 200 పైగా విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు. ఈ విధంగా మధ్యంతరంగా పాఠశాలను మూసివేయడం వలన తమ పిల్లల మానసికస్థైర్యం క్షీణించి మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొని విద్యలో వెనుకబడిపోయే ప్రమాదం ఉందని,కేవలం అకాడమిక్ ఈ సంవత్సరముకు గాను కు అనుమతిని ఇచ్చి మా పిల్లల జీవితాలకు ఇబ్బంది కలగకుండా చూడవలసింది గా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనను తెలియజేస్తున్నారు..విశ్వ ప్రగతి పాఠశాల యజమాన్యం,ఎంఈఓ,,తమ పిల్లల చదువు దృష్టిలో ఉంచుకొని ఈ అకాడమిక్ ఇయర్ కి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు.



## పోగొట్టుకొన్న సెల్ ఫోన్ అందజేసిన జమ్మికుంట యస్.ఐ.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలో జొన్నల రాజు ఆర్/ఓ సైదాబాద్ ఆంధ్రాబ్యాంక్ లో మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా ఆదివారం రోజు మధ్యాహ్నం 2 గంటలకు పిటీషన్ ఇవ్వగా జమ్మికుంట ఎస్ ఐ ఆరోగ్యం అద్వర్యంలో 2 గంటల వ్యవధిలో మొబైల్ ఆచూకి తెలుసుకొని బాధితుడికి సెల్ ఫోన్ అందజేశారు.



## మాజీ మార్కెట్ ఛైర్మెన్ తమ్ముడి కూతురు వివాహ వేడుకలలో పాల్గొన్న

### -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి డిసెంబర్ 8 తెలుగు వెలుగు న్యూస్**

మాజీ మార్కెట్ ఛైర్మెన్ కూచూరు. లక్ష్మారెడ్డి తమ్ముడి కూతురు వర్శిక వివాహం రాజీవ్ రెడ్డితో బృందావన్ గార్డెన్స్ మహబూబ్ నగర్ నందు నిర్వహించారు. ఇట్టి వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వధూ వరులను ఆశీర్వదించారు. ఈ వివాహా వేడుకు హాజరైన మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,రాళ్ళ.కృష్ణయ్య, బాలీశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కాలనీలో నిద్ర చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్న

### మాలల ఇండ్లలో నిద్రించిన ఎంపీ మల్లురమి

### మాదిగలను అవమానించిన వనపర్తి ఎమ్మెల్యే ఎంపీ మల్లురవి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



వనపర్తి పట్టణంలో శనివారం రాత్రి ఎస్సీ కాలనీలో నిద్ర చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోగా వనపర్తి కి వచ్చిన మల్లు రవి కి వనపర్తి చెందిన కౌన్సిలర్,మాల మహానాడు అధ్యక్షుడు కంటే నిరంజన్ అడ్డుపడి మాదిగల ఇళ్లల్లో ఎలా పడుకుంటావు అంటూ నిలదీయాలంతో వెంటనే 27వ వార్డు సంపన్నుల కాలనీలో ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కంటే నిరంజనయ్య అనే మాల మహానాడు అధ్యక్షుడి ఇంటిలో నిద్ర చేసి మాదిగలను అవమానించాడు. టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదిగ గంధం పరంజ్యోతి ఒక ప్రకటనలో కోరారు .అని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న వర్గీకరణ విషయంలో ప్రజలు ఏమనుకున్నా ప్రజా ప్రతినిధులు మాత్రం అందరినీ సమానంగా చూడాలి కానీ తమ వర్గాన్ని ఎత్తిచూపుతూ, మిగతా వారిని అవమానించడం సరికాదు ఇది ముమ్మాటికి రాజకీయ నేరం. మాదిగలు అని అవమానించిన ఎంపీ దానికి సహకరించిన ఎమ్మెల్యే బహిరంగంగా మాదిగలకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాదిగ సమాజ వర్గం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండే ఈ ప్రజాప్రతినిధులు గెలిచిన తర్వాత చేసిన ప్రమాణాలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు వీరు రాజీనామా చేయాలని టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి ఒక ప్రకటనలో కోరారు .

# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలి

### -తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జి.వెన్నెల కు వినతి పత్రం

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 8 తెలుగు వెలుగు న్యూస్**

హైదరాబాద్ లో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ జి.వెన్నెల గారిని మాదాపూర్ లోని ఆమె కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.వెన్నెల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాలు తనిఖీలో భాగంగా మూడు కేజీల ఎండుగంజాయి పట్టివేత

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 08**

జి శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ సంగారెడ్డి గారు తెలిపిన ప్రకారం ఆదివారం రోజున అక్రమంగా ఎండు గంజాయి రవాణా చేపడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు కె శ్రీనివాసరావు అసిస్టెంట్ సూపరిండెంట్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ గారి ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ స్టోర్ దగ్గర దెగుల్ వాడి నుండి కంగ్టి మార్గ మధ్యలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం స్ప్లెండర్ బైక్ నంబర్ %బా 29 చాం% 3850 పై ఎండు గంజాయితో పాటు ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. ద్విచక్ర వాహనంను తనిఖీ చేయగా 3 కేజీల ఎండు గంజాయి లభ్యమైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపినారు. అనంతరం ఈ తనిఖీలలో 3 కేజీల ఎండు గంజాయి, 2 మొబైల్ ఫోన్లు, ఒక స్ప్లెండర్ వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు మరియు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎక్సైజ్ స్టేషన్ నారాయణఖేడ్ నందు అప్పగించామని అధికారులు తెలిపారు. సదరు పట్టుబడిన వ్యక్తి వివరాలు

1. అర్జున్ తండ్రి పేరు సిద్దరాం గ్రామము నాగన్పల్లి. చింతాకి మండలం బీదర్ జిల్లా 2. మారెప్ప తండ్రి పేరు మోగులప్ప చింతాకి గ్రామం మండలం బీదర్ జిల్లా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారని ప్రస్తుతం చింతాకి గ్రామంలో నివసిస్తూ బీదర్లో గంజాయి కొని ఇక్కడ కంగ్టి చుట్టు పక్కల అవసరంవున్నా వినియోగ దారులకు అధిక ధరకు అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ రైడ్లో పాల్గొన్నా వారు పి వీణారెడ్డి సి బి.యాదయ్య ఎస్ఐ విఠల్ హెడ్ కానిస్టేబుల్. అనిల్ కుమార్ కానిస్టేబుల్ సతీష్ మెహన్ కానిస్టేబుల్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఉమ్మడి పెబ్బేరు అంగన్వాడి కేంద్రాలలో

# సరుకులు సంతకు...





## అందని.. పౌష్టికాహారం




### మెనూ..మింగేస్తున్నారా...

### బరువు తగ్గుతున్న బాల్యం

### సగటు విద్యార్థుల

### పోషకాహార లోపాలు

### గర్భిణీలకు నాసిరకం

### పౌష్టికాహారమే..

### పలువురు చేతివాటం..

### పర్యవేక్షణ కరువు

**తెలుగు వెలుగు పెబ్బేరు**

ఆరోగ్యవంతమైన బాల్యం బావి భారత సమగ్ర నిర్మాణానికి అత్యంత కీలకమైనఅంశం.ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ కొనసాగుతుంది. పెబ్బేరు ఉమ్మడి మండల పరిధిలో ఉన్నత అధికారులు మండలాలు క్లస్టర్లు వారిగా సూపర్వైజర్లు పరిధిలో అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతున్నాయి.ఆయా కేంద్రంలో అంగన్వాడి టీచర్ తో సహా ఆయాలు విధులు నిర్వహిస్తున్నారు, పెబ్బేరు ఉమ్మడి మండలంలో చాలాచోట్ల అంగన్వాడి కేంద్రాల్లో వారం రోజులపాటు నిర్వహించవలసిన భోజనం మెనూ పలచబడుతొంది. సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో చిన్నారులు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఉమ్మడి మండలంలోని కొన్ని అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థుల ఎత్తు బరువు విద్య ప్రమాణాలు 80 శాతానికి పడిపోయి.ఆయా అంగన్వాడి కేంద్రాలలో సూచించిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు అందించాలి, వీటిలో గుడ్డుతో పాటుగా, బాలమృతం, ఇతర పప్పు దినుసులు కూరగాయలతో కూడిన భోజనం వడ్డించాలి. చాలాచోట్ల మెనూకు విభిన్నంగా ఆరవ రోజు విద్యార్థులకు కూరగాయలతో కూడిన పప్పు అన్నంతో వడ్డించాలి అలా కాకుండా నీళ్ల చారుతో మ..మ అనిపించుకుంటున్నారు. అంగన్వాడి టీచర్లు. విద్యార్థులకు ఇవ్వవలసిన గుడ్డు విషయంలోనూ సంఖ్యాపరంగా కాకుండా ఆయా చిన్నారుల వయస్సు అనారోగ్య సమస్యలు సాకుగా చూపి పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు విద్య ప్రమాణాలు విద్యార్థులు వెనకబడడానికి ప్రధాన కారణంగా అంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు. ప్రతిరోజు సంబదిత అంగన్వాడి కేంద్రానికి రావలసిన విద్యార్థులు గైర్వాజరైనా కూడా వచ్చినట్టుగా లెక్కలేసుకుంటూనే లెక్కలేసుకుంటూనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా మండల స్థాయిలో క్లస్టర్ల వారీగా అధికారుల సమన్వయలోపం స్పష్టంగా కనబడుతుంది.స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యలకు సమాధానాలు ఇవ్వడంలో తడబడుతున్నారు.సిబ్బంది ప్రధానంగా అంగన్వాడీ టీచర్లు ఆయాల్లో గురుపు తగదాలు కూడా పెద్ద ఎత్తున నడుస్తున్నట్లు విమర్శలను వెల్లివెత్తుతున్నాయి.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన పర్వా వెంకట్...

**అన్నపురెడ్డిపల్లి: డిసెంబర్ 8 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డి పల్లి మండల కేంద్రంలోని స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్వా వెంకట్ సిఎంఆర్ఎఫ్ చెక్కును పెంట్లం గ్రామపంచాయతీ కి చెందిన తాటి శ్రీనివాసరావు %బా/సా% నాగేశ్వరరావు కు ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో పెంట్లం లోని స్థానిక నాయకులు మందాస్ పుల్లయ్య, సోయం వెంకటేశ్వర్లు, మాయర కృష్ణ ,తేజావత్ రంగా, తాటి మురళి ,మడివి నాగేంద్రబాబు ,చిన్నం మాలేష్, కంచు రాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన

### -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 8 తెలుగు వెలుగు న్యూస్**

ఖిల్లా ఘణపురం మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన చౌడమ్మ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చౌడమ్మ పండగ సందర్భంగా ఆలయం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో, నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చౌడమ్మ ఆలయం అభివృద్ధికి, నిధులు మంజూరు చేయడంతో ఆటో యాదవుల కోసం సామూహిక భవనం ఏర్పాటు చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, మల్లేష్, కృష్ణయ్య, రాజు, శ్యాంసుందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సమాఖ్య నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

### రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

### పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 8 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి పట్టణం నాగవరం శివారులో మహిళా సమాఖ్య నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ బి వెంకటేశ్వర్లు విభూతి నారాయణ మున్సిపల్ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి నక్క రాములు జంపన్న వినోద్ భువనేశ్వరి శ్యామ్ సత్యమ్మ శరవంద సుమిత్ర యాదగిరి జంపన్న చంద్రకళ ఎల్ఐసి కృష్ణ భాష నాయక్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి పరిశీలకునిగా ఓదెలు కుమార్ ఎంపిక

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**



గత మాసం నవంబర్లో 23, 27 తేదీలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన విద్యార్థి విజ్ఞాన్ మంతన్ టాలెంట్ పరీక్షకు,తెలంగాణ రాష్ట్రంలోని 128 మంది వివిధ పాఠశాలల విద్యార్థులు ఎంపిగ అయ్యారు.,వీరిలో 10 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక చేయడానికి డిసెంబర్ 25న నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఘట్కేసర్,హైదరాబాదులో వీరికి ప్రయోగాల పరీక్షల ద్వారా ఎంపిక చేశారు...ఈ ప్రయోగ పరీక్షకు శ్రీ బి.ఓదెలు కుమార్,పరిశీలకులుగా వ్యవహరించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ ఎంపిక పట్ల డిఈఓ జనార్దన్ రావు, స్వదేశ్ కుమార్, అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద,ఉపాధ్యాయ బృందం అభినందించారు..

# ఆదర్శం ఉపాధ్యాయ దంపతులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**

పెద్దపల్లి జిల్లా ,గుర్రంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి అయిన నేదునూరి కనకయ్య పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా,ఆ దంపతులు రేణుక -కనకయ్య సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శరీరదానానానికి ముందుకు రాగా వారికి శాలువా కప్పి గ్రీన్ గిఫ్ట్,జ్ఞాపికతో సత్కరించి అభినందనలు తెలియజేశారు...ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ...సదాశయ ఫౌండేషన్ సభ్యునిగా నేత్ర,అవయవ ,శరీర దానం ,పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు ఈ మధ్యే పార్థివ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి దానం చేసిన కీ.శే.వీరబోయిన లక్ష్మి (మిత్రులు ఉపాధ్యాయ సంఘ నాయకులు, రిటైర్డ్ యం.ఇ.ఓ సతీమణి)స్ఫూర్తితో మా దంపతులం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.వీరి ఆదర్శవంతమైన నిర్ణయం పట్ల అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికార్లు సురేంద్ర కుమార్,ఆగయ్య , జిల్లా టిపిటిఎఫ్ నాయకులు పోచయ్య, పరుశురాములు,రాజనర్సు,జడ్.పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు జానకి,పిఎస్ హెచ్.యం సుమిత్ర,గ్రామ నాయకులు నర్సింహా రెడ్డి,తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి,చిన్ననాటి స్నేహితులు నర్సయ్య,రాజయ్య,ఎర్రన్న ,కిష్టయ్య ఆ దంపతులను సత్కరించి వారి ఆదర్శ నిర్ణయాన్ని అభినందించి,ధన్యవాదాలు తెలిపారు.



# రేపు తెలంగాణలో బంద్‌కు పిలుపు?

## అప్రమత్తమైన తెలంగాణ పోలీసులు

**భద్రాది జిల్లా: డిసెంబర్ 08 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది..ఈ నెల 9న బంద్ పాటించాలంటూ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ లేఖను విడుదల చేశారు. ములుగుజిల్లాఏటూరునాగారం మండలం చెల్పాక సమీప అడవుల్లోని పోకలమ్మ వాగు దగ్గర జరిగిన పాశవిక హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు ఆయన తన పేరుతో మీడియాకు శుక్రవారం లేఖను విడుదల చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 9వ తేదీన తెలంగాణలో బంద్ పాటించాలని పిలుపుని చ్చారు. నవంబర్ 30న చెల్పాక పంచాయతీలోని ఓ వలస ఆదివాసీ గ్రామం లో ఏడుగురు సాయుధుల ను అధీనంలోకి తీసుకుని దగ్గరి నుంచి అతి కిరాత కంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేస్తారు.ద్రోహి ఇచ్చిన సమాచారం తో డిసెంబర్ 1వ తేదీన ములుగు జిల్లా. ఏటూర్ నాగారం మండలం, చెల్పాక గ్రామ పంచాయితీ అడవుల్లో పోల్ కమ్మ వాగు వద్ద తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు ఏడుగురి విప్లవకారులకు విషమిచ్చి అతి కిరాతంగా చంపారు.నవంబర్ 30వ తేదీ సాయంత్రం ఏడుగురితో వున్న మా దళం చల్పాక పంచాయితీలో ఉన్న వలస ఆదివాసీ గ్రామాన్ని కలిసి నమ్మిన వ్యక్తికి తినడానికి భోజనాలు ఏర్పాటు చేయ మని చెప్పారు. ముందుగా నే పోలీసులకు అప్రోవర్‌గా మారిన ఇన్ఫార్మర్ ద్వారా భోజనంలో విషం ఇచ్చి స్పృహం కోల్పోయే లాగా చేశారు.స్పృహా కోల్పోయిన కామ్రేడ్స్‌ను పట్టుకుని చిత్రహింసలు పెట్టి తెల్లవారుజామున 4 గంటలకు అతి సమీపం నుండి కాల్చి చంపారు. శత్రువు మోస పూరిత పథకంలో చిక్కి అమూల్య మైన కామ్రేడ్స్ కురుసం మంగు అలియాస్ పాపన్న, బద్రు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు, కోటి,తో పాటు... జెఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ సభ్యుడు ముచాకీ అందాల్ అలియాస్ కరుణాకర్ ఇల్లెందు- నర్సంపేట్ ఏరియా కమిటీ సభ్యుడు ముచాకీ బూమే అలియాస్ జమున ఏరి యా కమిటీ సభ్యురాలు పూనెం చోటు అలియాస్ కిషోర్...రీజినల్ కంపెనీ -2 మొదటి ప్లటూన్ పార్టీ కమిటి సభ్యుడు,కర్తం కామాల్ రీజినల్ కంపెనీ-2లోని రెండవ ప్లటూన్ నభ్యు డు,కామ్రేడ్ జైసింగ్ ఏటూర్ నాగారం-మహదేవ్ పూర్ ఏరియా దళం నభ్యుడు)లు ప్రాణాలర్పించారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరకులకు పేరు పేరున తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది'అన్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

## మాజీ జెడ్పిటిసి బిజెపి నాయకుడు పాల్వాయ్ సుధాకర్ రావు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8**

సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి పాల్వాయి సుధాకర్ రావు అందజేశారు. బెజ్జూరు మండలంలోని పాపన్నపేట గ్రామానికి చెందిన శంకర్ , జ్ఞానేశ్వర్ ,కృష్ణ పల్లి గ్రామానికి చెందిన లచ్చుం బాయ్, తిరుపతి, బారెగూడ గ్రామానికి చెందిన కార్తీక్, నాగులవాయి గ్రామానికి చెందిన సందీప్, ఆర్క గూడ గ్రామానికి చెందిన దుర్గయ్య లకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బిజెపి నాయకులు స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో సొంత డబ్బులు ఖర్చుచేసి వైద్యం చేయించుకొని సంబంధిత బిల్లుల ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దారులకు మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నేరుగా అందజేయాలని గౌరవ శ్రీ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, జాడి దిగంబర్, వస్సీ ఉల్లా ఖాన్, మెస్రం రాజారాం, ఎలాది నారాయణ, తేలి బాపు, బుజాది మల్లేష్ , గూడ రాకేష్, నికాడి రమేష్, నీకాడి శ్రీనివాస్, గట్టు తిరుపతి గౌడ్, కొప్పుల దిలీప్ , సపవాత్ బిక్షపతి ,కిషన్ గోపాల్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# ఆడపడుచు వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మీ - స్వర్గీయ బొగ్గుల వేణు దంపతుల కూతురు వైష్ణవి - గోపాల్ దంపతుల వివాహానికి ఆదివారం తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంత డబ్బులతో పుస్తెమెట్టెలను మాజీ సర్పంచ్ బొగ్గుల సాలమ్మ ఉపసర్పంచ్ నాయిని వేమరెడ్డి, బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, చెర్విరాల అశోక్ కుమార్, బొగ్గుల విజయ్ కుమార్ లిచేతులమీదుగా అందజేశారు. ఈసందర్బంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిలకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానని ఆయన అన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా తన స్వంత డబ్బులతో పుస్తెమెట్టెలను అందించిన దాత పబ్బ మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ సర్పంచ్ బొగ్గుల సాలమ్మ, బొగ్గుల విజయ్ - జ్యోతి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్, అశోక్ కుమార్, దొడ్లే ఆంజనేయులు, చిక్కుడు బాలేష్, చాకలి రాములు,ఉడుత బిక్షపతి,చాకలి సత్యనారాయణ, ఉప్పరి యాదగిరి, బొగ్గుల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందించేసిన

## ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 08**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఈరోజు నారాయణఖేడ్ మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు 72 మొత్తం మరియు కల్హేర్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 25 చెక్కులును లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ వారు అని తెలిస్తే చాలు వారికి చెక్కులను ఇవ్వకుండా వారికి ఇబ్బందుల కలిగించేవారు గత బిఆర్ఎస్ నాయకుల లాగా వ్యవహరించకుండా అలా కాకుండా ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి వివాహం జరిగిన 5 నెలలు లేదా 6 నెలల లోపు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు ప్రతి ఒక్కరికి ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అందేవిధంగా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మండల అధ్యక్షులు తాహేర్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, గుండె రావు పాటిల్, మాజీ సర్పంచ్, శ్రీకాంత్ పిఎసిఎస్ చైర్మన్ మనూర్, శ్రీకాంత్ స్వామి, చంద్రకాంత్, , మర్దొడ్డి తుకారం, బండారి సాయిలు,నాయకులు, తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు



# మృతిచెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకులు మరియు మాజీ బూత్ అధ్యక్షులు రాజు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది, పాంబండలో బీజేపీకి పునాధులు వేసిన నాయకుడు మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి తెలియజేస్తూ వారి కుటుంబానికి తన వంతు 5000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బీజేవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్ వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వారి కుటుంబానికి అండగా శివంపేట్ మండల బీజేపీ అధ్యక్షులు రవి ,బీజేవైఎం మండల అధ్యక్షులు భాస్కర్ , గ్రామ బూత్ అధ్యక్షులు కుమార్ , దుబ్బ శేఖర్ గారు, అక్క ముళ్ళ హరీష్,నాగోల వెంకటేష్, కుమ్మరి ఉదయ్, చింతకాడి వెంకటేష్ రావెల్లి వెంకటేష్, అక్క ముళ్ళ శ్రీకాంత్ గ్రామ బీజేపీ నాయకులు మరియు గ్రామస్తులు సంతాపం తెలియజేయడం జరిగింది.



# గేట్ వనంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుంధ భౌతిక గాయానికి నివాళులు అర్పించిన

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్

**తెలుగు వెలుగు డిసెంబర్ 8 శంకర్‌పల్లి**

నవాబ్ పెట్ మండల గేట్ వనంపల్లి గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుంధ ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ ఆమె నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ పుష్పమ్మ, మండల అధ్యక్షులు వెంకటయ్య, నవాబ్ పేట్, శంకర్‌పల్లి మహిళా మండలి అధ్యక్షురాలు ప్రభావతి, నాగమణి, సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్, ప్రసాద్ ఉన్నారు.



# లారీ కంటైనర్ వెహికల్ ఢీ ఒక్కరి పరిస్థితి విషమం :

**సదాశివపేట సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట పోలీస్ స్టేషన్ సమీపం లోని పెద్దాపూర్ వద్ద ద్విచక్ర వాహనం పై వెళ్తున్న వ్యక్తి కు వెనుకాలనుండి గుర్తు తెలియని లారీ ఢీ కొనడం తో పరిస్థితి విషమం. ప్రవేట్ హాస్పటల్ కు తరలింపు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది



## డిఎస్సి ఫలితాలలో విజయం సాధించిన ఖేడ్ నియోజకవర్గం అభ్యర్థులకు ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 08**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులను సన్మానించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువమంది ఉన్నారు అలాగే ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పది అని వారు అన్నారు గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే 5%శీ% వెయిలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు అలాగే నారాయణఖేడ్ గ్రంథాలయంలో అనేకమంది విద్యార్థులు చదివి ఉద్యోగం సాధించారు అనంతరం గ్రంథాలయంలో చదివి జాబ్ పొందిన విద్యార్థులు గ్రంథాలయంలో ఎమ్మెల్యే గారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయుల ఉందా మరియు వివిధ మండలాలకు సంబంధించిన ఎమ్ఈవోలు తదితరులు పాల్గొన్నారు





## ఎమ్మార్పిఎస్ అధ్యక్షునికి ఘన సన్మానం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అలవాల సంపత్ ను న్యాయవాది,బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శాలువాతో సన్మానం చేసి, మిఠాయిల పంపిణి నిర్వహించారు.ఆదివారం రామక్రిష్ణకాలనీ లోని బీజేపీ మండల అధ్యక్షుని నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీచేసి మాదిగ జాతికి న్యాయం చేసేలా పోరాడేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని పేర్కొన్నారు.30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణ పోరాటానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఊరట కల్పించిందని పేర్కొన్నారు.జాతి ప్రయోజనాల దృష్ట్యా సహకరించిన పార్టీలకు ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.మండల వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్ కమిటీలను బలోపేతం చేసి,ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పలాలకోసం పోరాడాలని అన్నారు. ఎమ్మార్పిఎస్ ముఖ్య నాయకులు అలవాల అనిల్, దావు అనిల్,రమేష్,శ్రీనివాస్,తడ్కపల్లి సాయి,వంశీ,అజయ్, సంపత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా హుజురాబాద్ మాజీ యం.పి.టి.సి కోయ్యడ శ్రీదేవి కమలాకర్ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**

కరీంనగర్ జిల్లాహుజురాబాద్ మాజీ యం.పి.టి.సి కోయ్యడ శ్రీదేవి కమలాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం రాత్రి వేడుకల ఘనంగా సాగాయి. వేడుకలలో ముఖ్యఅతిథిగా హుజురాబాద్ బల్దియా చైర్ పర్సన్ గంధి రాధిక శ్రీనివాస్ హాజరైనారు.,నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ ప్రముఖులు,నాయకులు,పెద్ద సంఖ్యలో వేడుకలు నిర్వహించారు.కోయ్యడ శ్రీదేవి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు బి ఆర్ ఎస్ మహిళా కార్యకర్తలు శాలువా కప్పి చిరు సన్మానం చేసి బొకేలు,అందజేశారు అనంతరం కేక్ కట్ చేసి వారికి తినిపించి, కొయ్యడ శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి,ముత్యం రాజు,శెంతన్ రెడ్డి,మోలుగు పూర్ణ చందర్,రమాదేవి,లావణ్య,సుశీల,మంజుల,సృజన,జీవిత కోయ్యడ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..





## వేదోచ్చారణ మధ్య ఘనంగా పూర్ణాహుతితో ముగిసిన

# అల్ఫోర్స్ శ్రీ శత చండీ మహాయాగం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

**కరీంనగర్ డిసెంబర్ 8**



అమ్మవారిని పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి అన్ని రకాలుగా శుభఫలాలు సిద్ధిస్తాయని తద్వారా వారు అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు విశ్వయోగి విశ్వం జి మహారాజ్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని స్థానిక ఇ- టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నటువంటి చండీయాగం సమప్త మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు అన్ని రకాలుగా వరాలు ఇచ్చేటటువంటి తల్లి చండీమాత అని మరియు సమాజంలో శాంతియుత వాతావరణం కల్పించేది చండీమాత అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ భక్తపార్వస్యాన్ని పెంపొందించుకోవాలని సామరస్యాన్ని పాటిస్తూ ప్రేమ ఆప్యాయతను పెంపొందించుకొని అమ్మవారిని కొలవాలని వారు ఉపదేశించారు.నేటి సమాజంలో సమయ భావం వలన చాలామంది ఆధ్యాత్మిక చింతనను కోల్పోతున్నారని ఇది చాలా విచారకరమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించుకొని వారి జీవితంలో అపూర్వఘట్టాలను పయనించాలంటే అమ్మవారిని కొలవాల్సిందేనని వారు ఘంటాపదంగా చెప్పారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యావేత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యారంగంలో రాణిస్తున్నటువంటి వారికి ఆ చండీమాత యొక్క కృపా కటాక్షములు వారికి, వారి పరివారానికి , వారి సంస్థల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఎల్లప్పుడు కూడా అధికంగా సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని వారు చెప్పారు.కరీంనగర్ జిల్లా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రమని,ఆధ్యాత్మిక చింతన పెంపొందించినటువంటి ఒక దిక్సూచి అని వారు కొనియాడారు ఇటువంటి కేంద్రంలో చాలా వైభవోపేతంగా మూడు రోజులుగా రుత్వికుల వేద గోశ మధ్య కార్యక్రమాన్ని సాంప్రదాయంగా ఆచారాన్ని పాటిస్తూ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరు కూడా చండీమాతను ఆరాధించడం ఒక గొప్ప సాంప్రదాయంగా మలచుకొని అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు..ఈ కార్యక్రమానికి సంధానకర్తగా నిలిచినటువంటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..అల్ఫోర్స్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అమ్మవారి ఫలితమే అని అమ్మవారి ఇచ్చినటువంటి వరంగా భావిస్తున్నానని చెప్పారు....అమ్మవారిని కొలవడం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చాలా గొప్ప విషయమని మా పరివారమే కాకుండా విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల్లో సైతం ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ వారిని ఆధ్యాత్మికత వైపు పయనించటట్టుగా కృషి చేస్తున్నామని చెప్పారు...విద్యా రంగంలో విజయాలు సాధించాలంటే ఎంపిక చేసుకున్నటువంటి రంగంలో సైతం విజయాన్ని సాధించాలంటే తప్పనిసరిగా అమ్మవారి దయ అవసరం అని గుర్తు చేస్తూ అమ్మవారిని ప్రతి సంవత్సరం ప్రతిరోజు చాలా గొప్పగా ఆరాధిస్తున్నామని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమాల నిర్వహణకు మమ్మల్ని వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తున్నటువంటి బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ కి ప్రత్యేకంగా అభినందించారు . చాలా విశేషంగా దేదీప్యమానంగా శోభయమానంగా వివిధ ద్రవ్యాలతో పుష్పాలతో చాలా గొప్పగా నిర్వహించినటువంటి చండీమాత మహాయాగానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి మరియు కార్యక్రమాన్ని జయప్రదం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా శుభాభినందనలు తెలియజేశారు...కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కార్యక్రమంలో భాగంగా అతిథులకు మహోన్నతంగా సన్మానం నిర్వహించి వారి ఆశీర్వచనాలు విచ్చేసిన వారందరికీ అందజేశారు..

# రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం:

**విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు**

**మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది?**

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8 స్పెషల్ కథనం**

డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.

**తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:**

సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

**నిర్లక్ష్యపు ధోరణి:**

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

**యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:**

ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?

**నాయకులు తీరును మార్చుకోవాలి:**

రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం



రాజకీయ నాయకుల బాధ్యత.

మీ నిర్ణయాలను గౌరవించే ముందు,మీ వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.

## టీఎస్ యూటీఎఫ్ విద్యా మహాసభలో పాల్గొన్నా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 08**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్ ) సంగారెడ్డి జిల్లా 6 వ విద్య మహాసభలలో పాల్గొన్నా శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ప్రముఖ ప్రొఫెసర్ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర మరియు జిల్లా టీఎస్ యుటిఎఫ్ ఫెడరేషన్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు,కార్యదర్శులు,మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు







## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..నిందితుల పట్టివేత

**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ. డీ వీ.శ్రీనివాసరావు , ఐపీఎస్**

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8**

ఆదేశాల మేరకు ఇస్గావ్ గ్రామం శివారు లో ఉన్నా ఎల్లమ్మ గుడి దగ్గర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న వారి పై దాడిచేసి అందులో దొరికిన వరిని పట్టుకొని విచారించగ వారి పేర్లు 01). కొట్రంగి.శంకర్ %o/శీ% రామచందర్ %=/శీ% కోసిని ఆఫ్ కాగాజ్నాగర్ రూరల్ 02). గడ్డం.సాయి కుమార్ %o/శీ% సత్యనారాయణ %=/శీ% ఈస్గాన్ 03). శండే. ప్రశాంత్ %o/శీ% మోతీరం %=/శీ% నామనగర్ %శీట% ఈస్గాం 04). కన్నేపల్లి. నందు %o/శీ% బాపు, %=/శీ% గన్నారం ఆఫ్ ఈస్గాం05). పిడిసింగుల. సాగర్ %o/శీ% శ్రీనివాస్ %=/శీ% చింతగూడ దొరికిన వారిని పట్టుకోని విచారించ గ మొత్తం 9 మంది కలసి అడినము అనీ చెప్పి పొలీసులను చూసి పారిపోయిన వారి వీవారాలు 06). నోముల. మల్లేష్ , %=/శీ% ఈస్గాం07). వాగు.సాయి %=/శీ% చింతగూడా 08). కొట్రాంగి. వెంకటేష్ %=/శీ% వేంపల్లి 09). ఎల్ల గౌడ్ %=/శీ% ఈస్గాం, అక్కడి నుండి పారిపోయారు అనీ తెలిపినారు వారి వద్ద నుండి 12,700/- నాగదు ను స్వాధీనం చేసుకొని ఈస్గాం పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్, సీఐ రాణా ప్రతాప్ తెలిపారు..ఈ టాస్క్ లో పాల్గొన్న వారు సీఐ రాణా ప్రతాప్, ఎస్సై వెంకటేష్ , పిసి రమేష్, మధు ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.



# అవుట్సోర్సింగ్ లో అక్రమం..

## ధన ధన్ డబ్బు చేసేది అవినీతి మళ్ళీ సమర్దించుకోవడానికి భజన బ్యాచ్ రెడీ

నువ్వు ఎంత మంది ని పేటీఎం బ్యాచ్ తో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసిన ని అవినీతి అక్రమాల పై కలం తో నిలదీయడం మానం మి అవినీతి చిట్టా బయటకు వచ్చే రోజులు దగ్గర్లోనే ఉంది వైద్య విధానా పరిషత్ ను అడ్డుపెట్టుకొని కోట్లకు పడగేత్తిన ని అవినీతి భాగోతం పై విశ్రామించకుండా వార్తలు రాయాలి అని కోరుకుంటున్న ప్రజలు ని బుద్ధి చూపిస్తూ విభజించి పాలించు అనే సిద్ధాంతంతో చిచ్చు పెట్టే శతవిధాల ప్రయత్నం

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఔటసోర్సింగ్ డాక్టర్ ఉద్యోగం కావాలంటే లేదా సానిటరీ సిబ్బంది ఉద్యోగం కావాలంటే వెంటనే వైద్య విధానా పరిషత్ లో ఓ ప్రముఖ అధికారి బినామీని కలిసి ఐదు లక్షలు కడితే చాలు జిల్లా వ్యాప్తంగా మీరు అనుకున్న ప్రభుత్వ వైద్యశాలలో ఉద్యోగం పట్టొచ్చు.తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్‌లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కొన్ని స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ లేదా తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే సంబంధిత పనిలో అనుభవం కూడా ఉండాలి. తెలంగాణ స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. విద్యార్హతలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హత సాధించిన వారికి నెలకు రూ.22,750ల వరకు జీతంగా చెల్లిస్తారు.అలాగే తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం పలు ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం ఖాళీలను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ విభాగంలో ఈ నియామకాలను చేపట్టనున్నారు. ఎంబీబీఎస్ విద్యార్హత కలిగిన వారు ఈ ఖాళీలకు అప్లయ్ చేసుకోవచ్చు. అలాగే.. అభ్యర్థులు టీఎస్ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ చేసుకుని ఉండాలి. మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.కానీ ఇదంతా పారదర్శకంగా జరుగుతున్నట్టు కనబడటం లేదు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా వైద్య విధానా అభ్యర్థులు వద్ద తల ఐదు లక్షల చొప్పున డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చారని వినికిడి.ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా ఒక్క సారిగా పెను సంచలనానికి దారి తీసింది. ఈ విషయం పైన కలెక్టర్ చాలా సీరియస్గా ఉన్నట్టు తెలుస్తుంది. ఈ ఘటన పై జిల్లా కలెక్టర్ గారు స్పందించి స్పెషల్ ఎంక్వయిరీకి ఆదేశాలు జారీ చేశారు అనేది లొగొట్టు చక్కర్లు కొడుతున్న వార్త.ఇప్పటికె ఈ విషయమై సదరు డిలింగ్ ఆఫీసర్ గారికి డబ్బులు ఇచ్చిన వారిని మరియు తీసుకున్న వారిని విచారించి ఇరువైపులా వాదనలు ఎంక్వయిరీ టీమ్ విన్నారని సమాచారం. సదరు డబ్బుల డిలింగ్ ఆఫీసర్ పైన గంభీరంగా నటిస్తూన్న లోపల మాత్రం పాయింట్ తడిసిపోతుంది అని బయటకు గుప్పుమన్న వార్త.అలాగే ఇప్పటికే ఆరోగ్యశ్రీ డబ్బులు అన్ని పర్మినెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ లేనందున డి డి ఓ గారి దీనికి స్పెషల్ ఇంచార్జి ఆ డబ్బులన్నీ శిలా పాపం తల పిడికేడని స్టాఫ్ మొత్తం పంచుకున్నారు. ఆరోగ్య శాఖ కమిషనర్ దగ్గరకు చేరిన కొత్తగూడెం స్పెషల్ ఎంక్వయిరీ రిపోర్ట్ ఉందని వినికిడి ఉద్యోగం చేసే జీతం సరిపోలేదంటూ ఇన్ని అడ్డదారులు అవసరమా అని జనాలు నిలదీస్తున్నారు.ఈ తథాంగం మొత్తం నడిపివేస్తున్నది డిస్టిక్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పటల్ సర్వీస్ దొరవారు అని వినికిడి అయ్యవారు శానిటర్ సూపర్వైజర్ ని ఏజెంట్ గా నియమించుకొని తన కార్యకలాపాలన్నీ సాగిస్తున్నారని వినికిడి.ఒక్కొక్క డాక్టర్ జీతం ఎంబిబిఎస్ డాక్టర్ జీతం 52000 ఎండి జీతం లక్ష రూపాయలు.ఒక్కొక్క హాస్పటల్లో సుమారుగా 8 మంది స్పెషలిస్టులు ఉన్నారు.ఈ లెక్కన సార్కు ఎంత ముట్టి ఉంటాయో ఊహించుకోండి.సార్ ఎం సత్య హరిశ్చంద్రుడు కాదు. వచ్చిన చోటల్లా మొత్తం ఖజానా ఖాళీ చేస్తా ఉంటాడు.ఇక ఇల్లందే కేంద్రంగా కొత్త బిజినెస్‌లిఇల్లందు కేంద్రంగా వైద్య విధానా పరిషత్ అధికారి ఒకరు అవినీతి అక్రమ సంపాదనతో చెలరేగి పోతున్నారు. ఏజెన్సీ మారుమూల



వెనుకబడిన ప్రాంతం కాబట్టి తన అన్యాయులను ఇద్దరినీ కాంట్రాక్టు డాక్టర్స్ గా నియమించి తన కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇక కొత్త అక్రమ కోణంలో భాగంగా తన బినామీ ని నియమించి ఇల్లందు లో ఓ కొత్త మల్టీ స్పెషలిటి హాస్పిటల్ ప్రారంభించి ఇప్పటి వరకు చేసిన అక్రమ ఔట్సరింగ్, కాంట్రాక్టు ఉద్యోగ నియామకం ద్వారా కడుపు నిడలేదు అన్నట్టు కొత్త దందా మొదలు పెట్టారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేయాల్సిన కాంట్రాక్టు పద్ధతిలో నియమించిన డాక్టర్ లను ప్రభుత్వ హాస్పిటల్ లో పని చెయ్యకుండా కొత్త హాస్పిటల్ లో 24గంటల సర్వీస్ మొదలు పెట్టి అసలు ప్రభుత్వ హాస్పిటల్ లో పని చెయ్యకుండా ప్రయివేట్ హాస్పిటల్ ద్వారా సంపాదన దందా మొదలు పెట్టారు.

**వైద్య విధాన పరిషత్ లో దొంగలు పట్టుకోండి కలెక్టర్ సాబ్**

మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పేద మరియు గిరిజన ప్రజలు సుదూర ప్రాంతాలాకు వైద్యం కోసం వందల కిలోమీటర్లు వ్యయ ప్రయసలోర్చి ప్రాణాలు అర చేత పెట్టుకొని వెళ్ళకుండా వారికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ స్థానికంగానే ఉన్న అన్ని వైద్యా విధాన పరిషత్ ఆస్పత్రులను స్పెషలిస్ట్ సేవల కోసం బలోపేతం చేయటానికి గత కొన్ని నెలల వ్యవదిలో తగు అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వసతులు ప్రభుత్వం చేపట్టటం జరిగింది.అయితే ఈ వైద్య విధాన పరిషత్ పనితీరు మాత్రం ఎన్నో అవమానాలకు తావునిస్తుంది.వైద్య విధాన పరిషత్ జూలూరుపాడు,మణుగూరు,ఇల్లందు, పాల్వంచ, అశ్వరావుపేట, కొత్తగూడెం,చర్ల ఈ ప్రాంత వైద్య శాఖలో శానిటేషన్ సిబ్బంది నియామకాల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగినట్టు, పెద్ద ఆఫీసర్ల జేబును నింపిన వారె ఆ అవకాశం దక్కించుకున్నారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.అదే కాక వైద్యశాలకు అవసరమైన పరికరాలు మొత్తం లెక్కల్లో, కాగితాల్లో మాత్రమే ఉంటున్నాయి. అవి హాస్పటలలో మాత్రం లేవని ఒకవేళ ఉన్నా అవి ఎందుకు పనికి రానివని కానీ ఆ పరికరాల కొనుగోలు కోసం ప్రభుత్వం వెచ్చించిన సొమ్ము పై సైతం పెద్దలు అనబడే వారి చేతివాటం ఉందని ప్రజల నుండి వస్తున్న ప్రశ్న.ఇదే కాకుండా గత రెండు సంవత్సరాల నుండి వైద్య శాఖ నుండి విడుదల చేసిన వైద్య శాలల నిర్మాణంలో సైతం అందిన కాడికి దోచుకొని వైద్య అధికారులు మరియు కాంట్రాక్టర్లు ఒకరికి ఒకరు చేదోడు వాదోడు గా ఉంటూ బిల్డింగ్ నిర్మాణాలు చేపట్టడం లేదు దానికి పూర్తి ఉదాహరణ ఇల్లందు వైద్య శాలలోని బిల్డింగే , యూజర్ చార్జీలు ఆరోగ్యశ్రీ నిధులు వివిధ ప్రధాన అంశాలపై జిల్లా కలెక్టర్ సారు పూర్తి విచారణ చేయాలని వివిధ ప్రజా సంఘాలు కలెక్టర్ సారు ను కోరుకుంటున్నారు.డయాలసిస్ పరికరాలు, ల్యాబ్ పరికరాలు,సానిటరీ, బెడ్స్, బెంచీలు, పాత ఎలక్ట్రికల్ వర్క్స్ ఇలా అన్నిటి పై సమగ్ర విచారణ చేయలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్.

# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం

పారదర్శకత, జవాబుదారీతనం మరియు నైతిక ప్రవర్తనను ప్రోత్సహించడం ద్వారా, మనం మరింత న్యాయమైన మరియు సమానమైన ప్రపంచాన్ని నిర్మించగలము.

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8**

ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 న,అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రపంచం కలిసి వస్తుంది. ఈ ముఖ్యమైన రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలు పై అవినీతి చూపే వినాశకరమైన ప్రభావాన్ని గుర్తుచేస్తుంది మరియు దాని కృత్రిమ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి సమిష్టి కృషికి ఆజ్యం పోస్తుంది.ఐక్యరాజ్యసమితి ఇలా ప్రస్తావిస్తుంది: "ప్రపంచం అంతటా ప్రజల శ్రేయస్సు మరియు స్థిరత్వాన్ని బెదిరించే సవాళ్లను – నేడు ప్రపంచం అనేక తరాలలో దాని గొప్ప సవాళ్లను ఎదుర్కొంటోంది. అవినీతి మహమ్మారి చాలా వాటిల్లో పెనవేసుకుని ఉంది."అవినీతి సమాజంలోని ప్రతి అంశంపై ప్రతికూల ప్రభావాలను కలిగి ఉంది మరియు సంఘర్షణ మరియు అస్థిరత తో లోతుగా ముడిపడి ఉంది, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి హాని చేస్తుంది మరియు ప్రజాస్వామ్య సంస్థలను మరియు చట్ట పాలనను బలహీనపరుస్తుంది," అని అది జతచేస్తుంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం కేవలం అవగాహన దినం మాత్రమే కాదుబీ ఇది చర్యకు పిలుపు. అవినీతిని సహించని ప్రపంచాన్ని సృష్టించే శక్తి మనకు ఉందని, ఇక్కడ వనరులను అందరికి మేలు చేయడానికి మరియు ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఇది గుర్తుచేస్తుంది.

**పేదరికం పై ప్రభావం !**

అవినీతి లేని దేశం, రంగం లేదంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. అవినీతి అంతగా ప్రపంచమంతా వ్యాప్తి చెందింది. ప్రతి వ్యవస్థ అవినీతి మయం అవడం వల్ల పేదవారి పై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. వారి స్థితిగతులను ఈ చర్యలు మార్చేస్తున్నాయి. అంతేకాదు, సమాజ ప్రమాణాలు దిగజారిపోతున్నాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ప్రభుత్వాలు, ఎన్జీవోలు.. ఇలా అందరూ చేతులు కలిపి అవినీతిపై ప్రజలకు అవగాహన కల్పించి, దానిని అరికట్టడానికి ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అవన్నీ ప్రజల అవసరాల ముందు పనికి రావడం లేదు.

భారతదేశంలో అవినీతి నిరోధక చట్టాలు మరియు విధానాలు

అవినీతి పద్ధతులను అరికట్టడానికి మరియు పారదర్శకతను ప్రోత్సహించడానికి భారతదేశం అనేక అవినీతి నిరోధక చట్టాలు మరియు విధానాలను అమలు చేసింది. ఈ




ఫ్రేమ్‌వర్క్‌లు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం మరియు నైతిక పాలనను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ఎలా పాటించాలి !**

అవినీతి నిరోధక దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యాపారాలు, ప్రభుత్వేతర సంస్థలు, మీడియా మరియు సాధారణ ప్రజలు పాల్గొనడానికి కొన్ని మార్గాలు సృజనాత్మక కార్యకలాపాలను నిర్వహించడం, అవినీతి సంఘటనలను నివేదించడం, ప్రచురణలు పై యుఎన్ యొక్క అవినీతి వ్యతిరేక లోగోను ఉపయోగించడం మరియు ఈవెంట్‌లు మరియు ట్విట్టర్ మరియు ఫేస్బుక్ వంటి సోషల్ నెట్‌వర్క్‌ల ద్వారా సందేశాన్ని వ్యాప్తి చేయడం.

**అవినీతి గురించి అవగాహన పొందండి**

అవినీతిని తగ్గించడానికి ఉత్తమమైన మార్గాలలో ఒకటి మరింత విద్యావంతులను మరియు జ్ఞానాన్ని పొందడం, తద్వారా మీరు అవినీతికి వ్యతిరేకంగా నిలబడటానికి మీ వాయిస్‌ని ఉపయోగించవచ్చు. ఈ రోజును పురస్కరించుకుని, లాభాపేక్ష లేని సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, మతపరమైన సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు పౌర సమాజంలో ఉన్నవారు ఉత్తమ అభ్యాసాల గురించి మరింత తెలుసుకోవడంలో సహాయపడే అనేక విభిన్న వనరులను పొందండి.



# సిరిసేడులో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8**

జమ్మికుంట పరిధి ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం ఆకట్టుకుంది. ఎస్ఎస్సి 2003-04 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి చిన్ననాటీ జ్ఞాపకాలు పంచుకున్నారు. బాల్య మిత్రులతో అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్కూల్ ఆవరణలో కలియతిరుగుతూ ముచ్చటించారు. 20 సంవత్సరాల తర్వాత అందరూ ఒక్కచోట కలవడం పట్ల పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తంచేశారు. తదనంతరం ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాఠశాలకు, సిరిసేడు గ్రామానికి ఉన్న తమ అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ఈ నేపద్యంలో 7వ తరగతి వరకు ఉన్న పాఠశాలను పదవ తరగతికి అప్-గ్రేడ్ చేయడానికి కృషిచేసిన మాజీ సర్పంచ్, తెలంగాణ సమయం తెలుగు దినపత్రిక ఎడిటర్ శ్రీ దిడ్డి శ్రీనివాస్ గారిని, ఎలబద్రి లింగయ్య తదితరులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు అప్పటి హెచ్ఎం మదునయ్య, లక్ష్మయ్య, చంద్రహరి, మంగళంపల్లి సంపత్, వేణు, సర్వోత్తం రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య హర్షం వ్యక్తంచేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి నిర్వాహకులుగా ఎండీ నయీం పాషా, ఏలేటి సురేందర్ రెడ్డి, కలాలు వేంకటేష్, భోగం స్వర్ణలత, కొక్కుల నాగరాజు, కొక్కుల సత్య, బూర్ల రాజు, చేవుల అయిలయ్య, గణపతి రాజ్, రమేష్ తదితరుల విద్యార్థులు కృషిచేశారు.



# 10 న మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 8**

తాండూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 10న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తాండూర్ మండల ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వెబ్సైట్ ద్వారా 9 లోగా రిజిస్ట్రేషన్ చేసుకుని మండల స్థాయిలో పాల్గొనాల్సిందిగా ప్రకటనలొ తెలియజేశారు వివరాలకు 9849998661, 9849234865 నంబరులో సంప్రదించాలని సూచించారు.






# నల్లవాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసిన

## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 08**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టులో ఈరోజు ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల పరిధిలోని 4,వెయిల ఎకరాలకు సాగు నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నల్ల వాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి మరియు ఎడమ కాలవలకు దాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాము అని అన్నారు అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఎకరాలకు నీరు అందించే విధంగా నేను ప్రభుత్వం ద్వారా మాట్లాడి కృషి చేస్తానని అన్నారు మరియు నల్లవాగు ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి మరియు సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను గత కొన్ని రోజుల క్రితమే విడుదల చేశాం అన్నారు గత పాలకులు 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు నల్లవాగు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారి సొంత లాభం కోసమే వారి పంటల కోసమే నీటిని విడుదల చేసేవారు పేద ప్రజల కోసం ఏ మాత్రం పట్టించు కోలేదు అని ఎమ్మెల్యే గారు అన్నారు కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు యాదవ్ రెడ్డి,గుండు నరేందర్, గుండు మోహన్,బండారి సాయిలు,శ్యామ్ ముదిరాజ్ జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మర్డొడ్డి తుకారం, వీర చరి, లక్ష్మయ్య, జైరాజ్,మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్,ఈగ మోగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్,మదు, నరస గౌడ్,గైనీ హనుమంతు, భూమ్ గోండా, రమేష్, నారాయణ, దేవాదాస్,పండరి,కృష్ణ, తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మండ్లు కురుమ,రామ కిషన్, మరియు ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు





# ఉచిత వైద్య శిబిరం

**తెలుగు వెలుగువలిగొండ మండలం డిసెంబర్ 08**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో మత్స్యాద్రిహాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. వృద్ధులు, చిన్నారులకు డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్, నరసింహ చారి, జి ఎన్ ఎం దివ్య తదితరులు పాల్గొన్నారు




# చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 8**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వైయస్సార్ ఫంక్షన్ హాల్లో చేనేత జౌళి శాఖ జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమ గురించి అమలు చేసిన నేత అన్నకు చేయూత ఏదన్న బీమా పథకాల గురించి వివరించారు ఆలేరు నియోజకవర్గంలో 1870 నేత కార్మికులకు 16.19 కోట్లను నేతన్న భీమా పథకం కింద 1. 20 కోట్లను సంవత్సరకాలంలో అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు ఆపీస్ సిబంధి, చేనేత కార్మికులు పాల్గొన్నారు



# 6 గ్యారెంటీ లు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

## ప్రజలను నిండా ముంచిందని విమర్శించిన

## జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**తెలుగు వెలుగు డిసెంబర్ 8 కల్వకుర్తి**

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని హామీ ఇచ్చి నిండా ముంచిన ప్రభుత్వం ఆడబిడ్డల తులం బంగారం లక్ష రూపాయలు నగదు ఆశ చూపి ఆగం చేసిన రేవంత్ రెడ్డి. మహిళలు 2500. రూపాయలు నిరుద్యోగులకు 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ పేద రైతుల భూములు దేవాలయం భూములు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్ల రూపాయలు సంపాదిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బిజెపి పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నరని తెలిపారు ఇకనైనా ఎమ్మెల్యే లో మార్పు రాకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు

6 గ్యారెంటీ లు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను నిండా ముంచిందని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి విమర్శించారు. వాళ్ళు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెట్టడానికి ఆడుతున్న ఆట ప్రజా పరిపాలన దినోత్సవాలు అని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి దుర్గాప్రసాద్ నరసింహ బాబీ దేవ్ నరేష్ వివిధ మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# వేదోచ్చారణ మధ్య ఘనంగా పూర్ణాహుతితో ముగిసిన అల్ఫోర్స్ శ్రీ శత చండీ మహాయాగం

**కరీంనగర్ తెలుగు వెలుగు**

అమ్మవారిని పూజించడం పూర్వజన్మ సుకృతమని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి అన్ని రకాలుగా శుభఫలాలు సిద్ధిస్తాయని తద్వారా వారు అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వం జి మహారాజ్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని స్థానిక ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో గత మూడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నటువంటి చండీయాగం సమస్త మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేసి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు అన్ని రకాలుగా వరాలు ఇచ్చేటటువంటి తల్లి చండీమాత అని మరియు సమాజంలో శాంతియుత వాతావరణం కల్పించేది చండీమాత అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ భక్తపార్వస్యాన్ని పెంపొందించుకోవాలని సామరస్యాన్ని పాటిస్తూ ప్రేమ ఆప్యాయతను పెంపొందించుకొని అమ్మవారిని కొలవాలని వారు ఉపదేశించారు. నేటి సమాజంలో సమయ భావం వలన చాలామంది ఆధ్యాత్మిక చింతనను కోల్పోతున్నారని ఇది చాలా విచారకరమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సమయాన్ని కేటాయించుకొని వారి జీవితంలో అపూర్వఘట్టాలను పయనించాలంటే అమ్మవారిని కొలవాల్సిందేనని వారు ఘంటాపదంగా చెప్పారు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యావేత్త నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని విద్యారంగంలో రాణిస్తున్నటువంటి వారికి ఆ చండీమాత యొక్క కృపా కటాక్షములు వారికి, వారి పరివారానికి , వారి సంస్థల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి ఎల్లప్పుడు కూడా అధికంగా సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని వారు చెప్పారు.

కరీంనగర్ జిల్లా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రమని మరియు ఆధ్యాత్మిక చింతన పెంపొందించినటువంటి ఒక దిక్సూచి అని వారు కొనియాడారు ఇటువంటి కేంద్రంలో చాలా వైభవోపేతంగా మూడు రోజులుగా రుత్వికుల వేద గోశ మధ్య కార్యక్రమాన్ని సాంప్రదాయంగా ఆచారాన్ని పాటిస్తూ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరు కూడా చండీమాతను ఆరాధించడం ఒక గొప్ప సాంప్రదాయంగా మలచుకొని అమ్మవారి కృపా కటాక్షములు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా నిలిచినటువంటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అమ్మవారి ఫలితమే అని అమ్మవారి ఇచ్చినటువంటి వరంగా భావిస్తున్నానని చెప్పారు. అమ్మవారిని కొలవడం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చాలా గొప్ప విషయమని మా పరివారమే కాకుండా విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల్లో సైతం ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ వారిని ఆధ్యాత్మికత వైపు పయనించటట్టుగా కృషి చేస్తున్నామని చెప్పారు. విద్యా రంగంలో విజయాలు సాధించాలంటే ఎంపిక చేసుకున్నటువంటి రంగంలో సైతం విజయాన్ని సాధించాలంటే తప్పనిసరిగా అమ్మవారి దయ అవసరం అని గుర్తు చేస్తూ అమ్మవారిని ప్రతి సంవత్సరం ప్రతిరోజు చాలా గొప్పగా ఆరాధిస్తున్నామని వారు గుర్తు చేశారు

ఈ కార్యక్రమాల నిర్వహణకు మమ్మల్ని వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తున్నటువంటి బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ కి ప్రత్యేకంగా అభినందించారు . చాలా విశేషంగా





దేదిప్యమానంగా శోభయమానంగా వివిధ ద్రవ్యాలతో పుష్పాలతో చాలా గొప్పగా నిర్వహించినటువంటి చండీమాత మహాయాగానికి విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరికి మరియు కార్యక్రమాన్ని జయప్రదం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వకంగా శుభాభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు కార్యక్రమంలో భాగంగా అతిథులకు మహోన్నతంగా సన్మానం నిర్వహించి వారి ఆశీర్వచనాలు విచ్చేసిన వారందరికీ అందజేశారు

# నవోదయ స్కూల్ ను అశ్వాపురం మండలం లోనే ఏర్పాటు చేయాలి

## - మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి

**తెలుగు వెలుగు:పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**



అశ్వాపురం :నవోదయ స్కూల్ కొరకు గత తెలంగాణ ప్రభుత్వం కాలంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గారి చొరవ తో ఏజెన్సీ ప్రాంతానికి ప్రభుత్వ భూమి వున్న అశ్వాపురం మండలం లో ప్రభుత్వ భూమి 30 ఎకరములు ను అప్పటి కలెక్టర్ నవోదయ స్కూల్ కు కేటాయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది.అలాగే నవోదయ స్కూల్ ప్రదేశానికి 1,50 కోట్ల తో బి టి రోడ్డు శాంక్షన్ చేసి టెండర్లు కూడా అయిపోయినాయి.కావున ఈ నవోదయ స్కూల్ ను వేరే మండలానికి తరలించడానికి వీళ్ళేదు.అలాగే గత ప్రభుత్వం లో సీతారామ పంప్ హౌస్ దగ్గర ప్రభుత్వ భూమి 50ఎకరాలలో పాల్ టెక్నిక్ కాలేజీ కి స్థలం కేటాయిస్తే ఆ కాలేజీ ని కృష్ణసాగర్ కు తరలించారు.గత ప్రభుత్వం లో అశ్వాపురం మండలానికి నవోదయ,పాల్ టెక్నిక్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే ఈ ప్రభుత్వం లో ఆ సంస్థలు వేరే మండలానికి తరలి వెళ్లడం మండల ప్రజల దురదృష్టకరం..ఆ సంస్థలు అశ్వాపురం మండలం లోనే నెలకొల్పాలని కోరుతున్నాము.




# నియోజకవర్గ బీసీలు అంతా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటే

## దుర్భాషలాడితే తాటతీస్తాం

## ఒక బీసీ ఎమ్మెల్యే పై మీకు ఎందుకంత అక్కసు

## తెలంగాణలో ఇంకా వెలమల పెత్తనం అవసరమా

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను దుర్భాషలాడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలి

## ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ అభినవ్

**తెలుగు వెలుగు షాద్ నగర్, డిసెంబర్ 9:**



బడుగు బలహీన వర్గాల జాతికి చెందిన ఒక ఎమ్మెల్యేను, 10 సంవత్సరాల రాజరిక కుటుంబ పోకడలతో బడుగు బలహీన వర్గాలను అణగదొక్కి, వారిని ఏ రకంగా ఎదగనీయకుండా, కులవృత్తులుగా గొర్లు బర్లు, చేప పిల్లలు ముష్టిగా వేసి మీ కులాలు ఇంతే అని, బడుగు బలహీన వర్గాల ప్రజలు అంతకు తప్పితే దేనికి పనికిరారు అనే ఉద్దేశంతో దౌర్జన్యపు, నియంతృత్వ దుష్ట పరిపాలన చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శిస్తే, అగ్రవర్ణ కుల అహంకారంతో వెలమలు, వీర్లపల్లి శంకర్ను ఫోన్లలో నానా దుర్భాషలాడడం, ఆయన ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నప్పటికీ, తమకు అనుకూలంగా ఉన్న పత్రికలలో ఆయనపై విపరీత ధోరణి ప్రదర్శించడం ఎంతవరకు సమంజసం అంటూ ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ అభినవ్ ప్రశ్నిస్తున్నారు. బలుగు బలహీన వర్గాలను పూర్తిగా అనగదొక్కాలని వెలమల దుస్సాంప్రదాయాన్ని తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని, ఇలాగే బడుగు బలహీన వర్గాలపై మీ పెత్తందారి వ్యవస్థ చూపిస్తే పూర్తిగా తరిమికొడతామని హెచ్చరించారు. మా బడుగు బలహీన వర్గాల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను దుర్భాషలాడితే తాటతీస్తామంటూ, మా ప్రియతమ ఎమ్మెల్యేను ఫోన్లో తిట్టిన వ్యక్తిని అరెస్టు చేసి వాడిపై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీసులను కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత

**తెలుగు వెలుగు వలిగొండ మండలం డిసెంబర్ 08**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన కల్లెం పెద్ద రాములు గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు , ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు

**తెలుగు వెలుగు వలిగొండ మండలం డిసెంబర్ 08**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో ఆదివారం రోజున గౌడన్నల కులదైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలు పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్ ,మార్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్, జువ్వగాని సుమన్ గౌడ్, బంధారపు అనిల్ గౌడ్, గౌడ్ అన్నలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి బీ ఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**పెద్ద అడిశర్లపల్లి డిసెంబర్ 08 తెలుగు వెలుగు**

ఉమ్మడి పి.ఏ.పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి తోపాటు 60మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరిక

– బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం – కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..

**నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది.**

-నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఆఖరికి పోలీసులు కూడా రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.

-ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు.

-నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. -ఏడాది పొడవునా రాష్ట్రమంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది. -ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పి.ఏ.పల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి తోపాటు 60మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, ఆఖరికి పోలీసులు కూడా రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.ఏడాది పొడవునా రాష్ట్రమంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.పది నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా



రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు

కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డిచీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అన్నడు అని గుర్తు చేశారు.దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.రుణమాఫీ డిసెంబర్ 9, 2024 వరకు చేస్తానని ఇప్పుడు అంటున్నారు, అది కూడా 3లక్షల మందికే అట ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని ఆయన గుర్తు చేశారు.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అనేది పెద్ద మోసం నిరుద్యోగ యువత పై అరాచకం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యంగా ఫలాలు దక్కకూడదా రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు, రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడు రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడున్నారు. అధికారం వచ్చాక పత్తా లేకుండా పోయారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యాపు రావు, మునగాల అంజి రెడ్డి, మద సుధాకర్ గౌడ్,రాయనబోయిన శ్రీను,కర్నాటి రవి కుమార్,బొడ్డుపల్లి కృష్ణ,వడ్త్యా బాలు,తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన వారు శ్రీను, రవి,నాగరాజు,వంశీ,సైదులు, రమేష్, యాదయ్య,ప్రసాద్,ముత్తయ్య, రమేష్,నరేష్, అంజి,నరహరి,శివ,శ్రీనాథ్,యాదయ్య,రమేష్,సైదులు, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# ఆత్మరక్షణ కు కుంగ్ ఫూ కరాటే చాలా అవసరం.

## – మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్.

**లక్షెట్టిపేట్, డిసెంబర్ 08 :( తెలుగు వెలుగు):**

ఆత్మరక్షణ కు కుంగ్ ఫూ కరాటే చాలా అవసరం అవుతుంది అని మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ లోని గురునానక్ ఫంక్షన్ హాల్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ ఫోర్త్ మీట్ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా కరాటే మాస్టర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...... పేదవాడికి అందుబాటులో ఉన్న ఆర్ట్ అంటే కుంగ్ ఫు కరాటే అని ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు కుంగ్ ఫూ నేర్పించాలని అన్నారు. ముఖ్యంగా నేటి యుగంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడుల నుండి తమను తామూ కపడుకోవడానికి కుంగ్ ఫూ ఆర్ట్ చాలా ఉపయోగాపడుతుంది అని అన్నారు. పిలల కు భోజన సహాయం చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు ధన్యవాదములు తెలిపారు, పోటీలు లో సుమారు 700 మాంది విద్యార్థులు 100 కుంగ్ ఫూ మాస్టర్లు పాల్గొన్నారని తెలిపారు.

జిల్లా నలు మూలాల నుండి విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉంది అని ప్రభుత్వము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు కూడా కుంగ్ ఫూ పై అవగాహన కల్పిస్తూ ఈ విద్యను ప్రతి విద్యార్థికి అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్ దండేపల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, దండేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ సురేష్ నాయక్,రంజిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ గాంధీ గ్రామీణ సంస్థల విజ్ఞాన సదస్సు పోస్టర్ ను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చే ఆవిష్కరణ

డిసెంబర్ 22న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ లు సంయుక్తంగా యాదగిరిగుట్ట లోని రెడ్ల సంక్షేమ సంఘం భవన్లో నిర్వహించ తలపెట్టిన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు పోస్టర్ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లాంఛనంగా ఆవిష్కరించారు

ఆదివారం నాడు ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞాన సదస్సు కన్వీనర్ పడమటి పావని సంస్థల నేతలు కే గోపాల్ అరదీప్ రెడ్డి చైతన్య రెడ్డి సతీష్ నేత తదితర సమక్షంలో ఆవిష్కరనలో పాల్గొనగా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో ఈ సందర్భంగా దేశంలోని సేంద్రియ వ్యవసాయం ద్వారా కృషి చేస్తున్న రైతులకు పుడమిపుత్ర అవార్డులు వ్యవసాయ అనుబంధ అధికారులకు శాస్త్రవేత్తలకు వైద్యులకు జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులతో సత్కరించనున్నట్లు సంస్థ కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ. కిరణ్ కుమార్ రెడ్డికి వివరించారు సదస్సులో భాగంగా వ్యవసాయ అనుబంధ మరియు గాంధీ తత్వ సంబంధించిన 100 స్టాళ్ళ ను ఏర్పాటు చేస్తున్నట్లుగా ఎంపీకి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి వివరించారు చరఖా ప్రదర్శన 500 గాంధీ విగ్రహాల సామూహిక సామూహిక ప్రదర్శన అదేవిధంగా గ్రామ నిర్మాతలు ఉత్పత్తుల ప్రదర్శన పురాతన ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన మల్కం బ్ యోగ ఎద్దుగానుగా ప్రదర్శనలు గాంధీ ఫోటో గ్యాలరీలు గాంధీ క్యాలెండర్ ఆవిష్కరణలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో హాజరవుతుండగా వేలాదిమంది గాంధీ విజ్ఞాన సదస్సులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేస్తారని ఈ సందర్భంగా యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు





# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక పట్ల హర్షం

**తెలుగు వెలుగు డిసెంబర్ 8 ఇల్లంతకుంట**

జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్, ఇన్స్ స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థుల నమూనా లు నామినేట్ కాగా సైన్స్ ఫేర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆర్లిన్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని ప్రదర్శించిన పరిశ్రమ వ్యర్థల ఉద్గారణల శుభ్రత ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదిగా అవార్డు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించేలా ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని వారు తెలిపారు. విద్యార్థులలో ఉన్న సాంకేతిక సృజనాత్మక తను వెలికి తీసేలా విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, మహేందర్, బిన్నీ, నరేష్ రెడ్డి లను అభినందించారు.




# కమలనాధుల బైక్ ర్యాలీ.

## – హస్తానికి వ్యతిరేకంగా నిరసనలు – అధికార పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత

**మహాదేవపూర్ డిసెంబర్ 8 తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు, మంథని నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునిల్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మహాదేవపూర్ నుండి కొయ్యురు(నాగులమ్మ దేవాలయం) వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా చంద్రుపట్ల సునిల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా, వ్యతిరేక విధానాలకు నీరసనగ ఈ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుపుతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% మహిళలలకు 2500 ఇస్తానని మోసం చేసిందని, రైతులకు 15000 పెట్టుబడి సాయం చేస్తానని నమ్మించి ఎలక్షన్స్ లో గెలిచి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% తెలంగాణా ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి రోజు పబ్బం గడుపుతుందని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందని, ప్రజలలో కూడా ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలయిందని, రాబోయే రోజులలో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, రానున్న స్థానిక ఎన్నికలలో బీజేపీ సైతం పోటీ చేస్తుందని వారు మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,



# వాహనం ఢీకొని జింకకు తీవ్ర గాయాలు.

**తెలుగు వెలుగు,చిన్నశంకరంపేట:**

చిన్నశంకరంపేట మండలంలోని కొండాపూర్ అటవీ ప్రాంతంలో రోడ్డుపై జింకను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా జింక గాయపడింది. అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ప్రమాదానికి గురైన జింకను గుర్తించారు. వెంటనే జింకను రోడ్డుపై నుంచి పక్కకు తరలించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు గాయపడ్డ జింకను ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు తెలిపారు.

# సిగ్నల్ లో అంతరాయం గంటల తరబడి ఉప్పల్ ట్రాక్ లో రైళ్ళ నిలిపివేత

**తెలుగు వెలుగుకమలాపూర్**

హనుమకొండ జిల్లా ఉప్పల్ రైల్వే గేటు సమీపంలో సిగ్నల్ లో అంతరాయం ఏర్పడడంతో గంటల తరబడి రైళ్లు ట్రాక్ పై నిలిపివేశారు. దాదాపు రెండు గంటల సమయం వరకు రైల్వే గేట్ వద్ద చాలా వాహనాలు ఆగడం జరిగింది. ఉప్పల్ వద్ద ఉన్నటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఇంకా పూర్తి కాకపోవడంతో ఇలా సిగ్నల్స్ సమస్యలు ఉన్నప్పుడు ఇక్కడ వాహనాలు ఆగల్సిన పరిస్థితి వస్తుంది. ఈ రైల్వే గేట్ వద్ద ప్రయాణికులకు గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు కలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.





# రజాకర్లను, ఆంధ్ర వాదులను తరిమికొట్టిన తెలంగాణ గడ్డ రా ఇది

**తిట్టడం కాదు తరిమికొట్టే రోజులు దగ్గరున్నాయి**

**రాష్ట్రాన్ని దోచుకున్నది, పేదలను నాశనం చేసింది, ప్రజలను ఆగం పట్టించింది మీ వెలమలు కాదా**

**హరీష్ రావు, కేటీఆర్ లు పోలీసులను తిట్టలేదా?**

**కేసీఆర్ మాట భాష యాస తీరు మీకు తెలియదా?**

**బడుగు బలహీన వర్గాల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మా ఎమ్మెల్యే పై మీకెందుకు అంత అక్కసు**

**కేసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజలందరి కాళ్లు మొక్కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**ఖబర్దార్ వీర్లపల్లి శంకర్ వెంట మొత్తం బీసీ సేన ఉంది**

**తెలుగు వెలుగు షాద్ నగర్, డిసెంబర్ 9:**

ఖబర్దార్ వీర్లపల్లి శంకర్ వెంట మొత్తం బీసీ సేన ఉంది, ఆయనను తిడితే ఊరుకుంటాం అనుకుంటున్నారా, రజాకర్లను, ఆంధ్ర వాదులను తరిమి తరిమి కొట్టిన చరిత్ర తెలంగాణ వాదులది, తెలంగాణ గడ్డది, దమ్ముంటే వీర్లపల్లి శంకర్ ను ఫోన్లో తిట్టినవాడు రేపు ఉదయం 10 గంటలకు కెసిఆర్ ను కేటీఆర్ ను హరీష్ రావును కవితను, ఇంకా ఎందరైనా వెలుమ నాయకులను తీసుకొని షాద్నగర్ చౌరస్తాకు రండి బిడ్డ మేము ఇక్కడే ఉంటామని మీడియా సమావేశంలో బీసీ సేన నాయకులు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గత రెండు మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని హాట్ టాపిక్ గా మారిన వీర్లపల్లి శంకర్ వెలమల వ్యవహారం ఆయన తన మాటలు ఉపసంహరించుకున్నప్పటికిని వెలమ నాయకులు ఆయన పీఏ కి ఫోన్ చేసి వీర్లపల్లి శంకర్ ను దుర్భాషలాలడం పట్ల తీవ్ర మనోవేదనకు గురైన బీసీ లందరూ ఈరోజు ఆదివారం దేవి గ్రాండ్ రెస్టారెంట్లో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దేశం మొత్తంలో 60 శాతం ఉన్న బీసీలు స్వాతంత్ర పోరాటంలో పాల్గొని స్వాతంత్రం తీసుకురాలేదా అని ప్రశ్నిస్తూనే, 0.5 శాతం ఉన్న వెలమలు గత పది సంవత్సరాల కాలంలో, మీ వెలమ కులస్తులైన కల్వకుంట్ల కుటుంబం చేసిన అరాచకాలు దోపిడీలు దౌర్జన్యాలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల హక్కులను కాలరాసిన విధానాలు మీకు కాన రాలేదా, వీర్లపల్లి శంకర్ తన వీడియో ప్రసంగంలో కల్వకుంట్ల కుటుంబాన్ని సంబోధించి తిడితే దాని సాకుగా పెట్టుకుని పెద్ద రాద్ధాంతం చేస్తున్నారు, ఇది జరిగి ఆయన తన మాటలను ఉపసంపరించుకున్నప్పటికిని ఆయనను ఫోన్లలో తిడుతున్నారు, కొడకా మీకు దమ్ముంటే, మీ వెలమ నాయకులందరని తీసుకొని రేపు షాద్నగర్ చౌరస్తా కు రండి, అక్కడ వీర్లపల్లి శంకర్ వెంట మొత్తం బిసి సేన ఉంటుంది చూసుకుందాం అన్నారు. గత పది ఏళ్ల కాలంలో ఏ కులాలను ఎదగనీయకుండా ముదిరాజులకు చేపలు, గొల్ల కులానికి గొర్లు, గౌడ కులస్తులకు తాటి చెట్లు ఇచ్చినప్పుడు మా మనోభావాలు దెబ్బ తినలేదా? అప్పుడు మాకు ఏమైనా మీరు క్షమాపణలు చెప్పారా, కేటీఆర్ హరీష్ రావులు పోలీసులను దుర్భాషలాడినప్పుడు మీరంతా ఎక్కడున్నారు అప్పుడే ఏమైనా కేటిఆర్ హరీష్ రావు లతో క్షమాపణలు చెప్పించారా? మీ కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాలు బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మీద అణిచివేత ధోరణి ప్రదర్శించినప్పుడు, ఏ కులం వాళ్లకి ఆ కులం కులవృత్తులు ఆపాదించినప్పుడు, మీ వెలమలకు ఇవన్నీ గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లో ఎవరు కూడా ఇంజనీర్లుగా డాక్టర్లుగా పోలీసులుగా టీచర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలలోకి రాకుండా కేవలం కులవృత్తులు చేసుకుని బతుకు మన్నప్పుడు మా మనోభావాలు దెబ్బ తినలేదా? అని ప్రశ్నించారు. కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలపై చేసిన దౌర్జన్యాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి కాళ్లు మొక్కి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, పసుల ప్రశాంత్ ముదిరాజ్, నియోజకవర్గ బీసీ సేన అధ్యక్షుడు నరేష్, ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు మల్లేష్, నందిగామ కృష్ణ తో పలువురు బిసి సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# యువజన కాంగ్రెస్ నాయకులు ఆత్మీళన సమ్మేళనం

**తిమ్మాపూర్ తెలుగు వెలుగు**

మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం అల్గునూరు లోని ప్రైవేటు హోటల్ లో యువజన కాంగ్రెస్ అత్మీళన సమ్మేళనం యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తుంకుంట ఆంక్ష రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఇటీవల గెలుపొందిన నాయకులకు పలు సూచనలు సలహాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ , చేశామని గుర్తు చేశారు. అంతకుముందు వివిధ విభాగాల్లో గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు,కరీంనగర్, చొప్పదండి, హుజురాబాద్ నియోజకవర్గ యువజన నాయకులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**ఐదు కోట్ల 74 లక్షల తో జకినాలపల్లి తుర్క చెరువుకు శంకుస్థాపన**

**ఉర్కొండ డిసెంబర్ 08 (తెలుగు వెలుగు)**

ఊర్కొండ మండలంలోని జకినాలపల్లిలో తుర్కచెరువుపై 5 కోట్ల 74 లక్షలతో నిర్మిస్తున్న ఆయకట్ట నిర్మాణానికి 12 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం జకినాలపల్లి గ్రామంలోని తుర్కచెరువుకి 5 కోట్ల 74 లక్షలతో ఆయకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని అన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులకు 17.8 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు త్వరలోనే 20 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు మండలంలోని లబ్ధిదారులకు జూన్ నుండి నవంబర్ వరకు 4732 మంది మొత్తంగా 39 లక్షలు బిల్లును ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. జడ్చర్ల నియోజకవర్గంలో జూన్ నుంచి నవంబర్ వరకు 200 ఉచిత యూనిట్ల కరెంటు ఇప్పటివరకు 54,328 మంది లబ్ధిదారుల మొత్తంగా 8.65 కోట్ల బిల్లును ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మందికి మొత్తంగా 259 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే మొత్తంగా రోడ్ల నిమిత్తం పదేళ్లలో 93 కోట్లు తీసుకొస్తే, నేను మొదటి సంవత్సరంలోనే 153 కోట్లు తీసుకొచ్చానని తెలిపారు. ఈ విధంగా వె ం ు ద టి



సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బంగారమ్మ శంకర్,మాజీ ఉపసర్పంచ్ లు కృష్ణారెడ్డి, చంద్రయ్య, గుండ్లపల్లి వెంకటయ్య,రమేష్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జగద్గిరిగుట్ట లో భారతీయ మగ్ధుమ్ సంఘం జెండా ఎగురవేత

**కుత్బుల్లాపూర్ తెలుగు వెలుగు**

భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లో హైద్రాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ డబ్లు లిమిటెడ్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.సిఐటియు వాళ్లు కార్మికులను ఎంత అన్యాయం చేశారో ప్రసిడెంట్ రాము కార్మికులకు వివరించారు. వేతన ఒప్పందం చేయకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యం తో కలసి కార్మికులను అన్యాయం చేస్తూ తిరిగి బిఎంఎస్ యూనియన్ నాయకులను కార్యకర్తలను బదునామ్ చెస్తూ కాలం గడుపుతున్న సిఐటియు ను తరిమి కొట్టాలని బిఎంఎస్ పిలుపు ఇచ్చారు. రాబోవుకాలంలో ఎన్నికలు వస్తాయి కాబట్టి భారీ సంఖ్యలో బిఎంఎస్ మెంబర్ షిప్ చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ టి.రాము, బిఎంఎస్ సీనియర్ నాయకులు టీ. జయేందర్ , యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎ .మహిపాల్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ , ఇంద్రాల మహేష్ , వైస్ ప్రెసిడెంట్ పి .అంజయ్య , బిఎంఎస్ కమిటీ మెంబర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



# బయ్యారం మండలము లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం, తెలుగు వెలుగు**

బయ్యారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఇల్లందు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య ఈ సందర్బంగా మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చినాక దాదాపు అన్ని బజార్లలో సి సి రోడ్స్ వేయించటం జరిగిందని గత పదేండ్లలో చేయని పనులన్నీ ఈ ఐదేండ్ల కాలములో జరుగుతాయని అన్నారు. ఈ రోజు ఏజెన్సీ ప్రాంతంలో సుడిగాలి పర్యటన చేశారు ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఆదివాసి గిరిజహిళలు కాంగ్రెస్ నాయకులు మేళ మేళాలతో పూల మాలలతో ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బయ్యారం మండల నాయకులు సనప సోమేశ్ పోలె బోయిన వెంకటేశ్వర్లు పర్షిక రాజు పూసం రమేష్ కారం భాస్కర్ చింత ప్రసాద్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, వెంకటపతి,రాకేష్, వెంకటేశ్వర్లు మరియు మండల అధికారులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# 500 కోట్లతో ఆలేరు అభివృద్ధి

## 250 కోట్లు అభివృద్ధి కొరకు ప్రపోజల్

### ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఐలయ్య

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 8**

ఒక్క సంవత్సర కాలంలో ఆలేరు నియోజకవర్గం 500 కోట్లతో అభివృద్ధి సాధించామని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ప్రజా పాలన సందర్భంగా ప్రగతి నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకమైన మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు నివేదికను అందజేశారు. ఈ మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గం ఎనిమిది మండలాల నుండి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద ఎతున్న హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించారు. ఆ తర్వాత, ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయ్యె సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా మిత్రుల సమక్షంలో కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడిన అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ వారు అందజేసిన సలహాలు సూచనలు స్వీకరించారు.

ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం, అంతర్గత మొరుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు వివరించారు. అనేక గ్రామాలలో గల వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జనాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరైనది కాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ సంక్షేమ వికాసం ఉందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 37 వేల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా అందాయి. 3.5 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారన్నారు. ఉచిత బస్సు పథకం ద్వారా యాదగిరిగుట్ట డిపో నుండి 83 లక్షల మంది మహిళలు. ప్రయాణించి36 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారన్నారు. గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటుతో ఆలేరు నియోజకవర్గంలో 54 వేల కుటుంబాలు సబ్సిడీ ద్వారా 12 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారు. రైతు రుణమాఫీ ఆలేరు నియోజకవర్గంలో రుణమాఫీ ద్వారా 29.420 వేల మంది రైతులు 236 కోట్ల రూ. లబ్ధి పొందారన్నారు. ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుతలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. యువ వికాసం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. చేయూత రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అందిస్తున్నారాని. ఆలేరు నియోజకవర్గంలో 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందనన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,130 మంది పేదల వైద్యానికి 7.50కోట్ల రూ. చెక్కులు అందించడం జరిగిందన్నారు. ముందుస్తు వైద్య చికిత్స కోసం 800 మంది లబ్దిదారులకు %ూాజ% లు అందించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, 20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 210 కోట్ల తో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకోనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు. ఆటోలు పునఃరుద్దరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)అఖండ దీపారాధన మరియు కొబ్బరికాయులు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తాపడం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు.



యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మీడియా మిత్రుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్ క్యాంప్ ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి, మొదటిది చైర్మన్ మధు సుధన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాలా చైతన్య మహేందర్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ లు శ్రీశైలం, అశోక్, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ ,టౌన్ అధ్యక్షులు భరత్ ,ఆలేరు టౌన్ అధ్యక్షులు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ నాయకులు బీజాన భాస్కర్, నాగరాజు, తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ఎస్ పి కాల్వ మరమ్మతులకు 20 వేల నగదు అందజేసిన ప్రణవ్

### రైతులకు ఏకష్టమొచ్చినా అండగా నేనుంటా

### - హర్షం వ్యక్తం చేస్తున్న పలు గ్రామాల రైతులు

**తెలుగు వెలుగు కమలాపూర్ డిసెంబర్ 08**

కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాలువ ద్వారా వ్యవసాయం సాగిస్తున్న రైతన్నలను ఆదుకునేందుకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రణవ్ ముందుకు వచ్చారు. ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కాల్వ మరమ్మత్తుల కోసం రైతులకు 20 వేల రూపాయలను అనుచరులతో పంపించారు. నగదు మొత్తాన్ని రైతులకు నేడు అందించడంతో ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటుగా రైతులకు ప్రణవ్ అండగా ఉంటున్నారని వారికి రుణపడి ఉంటామని రైతులు పేర్కొన్నారు. మరమ్మతులు సహాయంతో నీరు సమృద్ధిగా చేరి తమ పంటలు పండుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, డాక్టర్ మౌటం కుమారస్వామి, మాజీ సర్పంచ్ కెత్తె రవీ, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేత్తె విజేందర్, తాటిపాముల రాములు, రమణారెడ్డి, బోయిని విజయ్, మామిడాల సమ్మయ్య, బోయిని శివ, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.




# విద్యాశాఖ కు వెంటనే మంత్రిని నియమించాలి

### బి సి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్

**తెలుగు వెలుగు/ డిసెంబర్ 08మిర్యాలగూడ**



కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యావ్యవస్థలో అనేక లోపాలకు ఆస్కార ఏర్పడిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు, కార్పొరేట్ విద్యా సంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో విద్యార్థులను మానసికంగా హింసించి విద్యార్థులను పొట్టన పెట్టుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలను తెలంగాణలో రద్దు చేయాలిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. విద్యాశాఖకు వెంటనే మంత్రి నియమించి విద్యావ్యవస్థను తెలంగాణలో గాడిన పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారుగురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు, కావున ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించి వెంటనే శాఖ మంత్రి నియమించి విద్యావ్యవస్థలో జరుగుతున్న లోపాలను చక్కదిద్దాలని వారు కోరారు, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థ పైన ప్రభుత్వ విద్యలో జరుగుతున్న లోపాలను సరిదిద్దాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పిలుపునివ్వడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

# కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్లు

**తెలుగు వెలుగుగరిడేపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 08**

కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్లల మారాయని సిఐటియూ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ అన్నారుఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో కోలా నాగమణి అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఈనెల 16,17 న కలెక్టరేట్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వించనున్నట్లు తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తానని పేర్కొంది. 2015లో మోడీనే స్వయంగా ప్రకటించాడు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, భద్రత–ఆరోగ్యం –పని పరిస్థితుల సంబంధిత కోడ్ అని నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తున్నది. మందబలంతో, ప్రతిపక్ష పార్టీలను పార్లమెంట్ నుంచి బహిష్కరించి ఎటువంటి చర్చ లేకుండా వాటిని ఆమోదింప చేసుకుంది. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను కాల రాస్తుంది. ఈ కోడ్ రావడానికి ముందు కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి 14 రోజుల వ్యవధి సరిపోయేది. ఇప్పుడు దాన్ని 60 రోజులకు పెంచారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ నెరవేర్చి వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేబర్ కోర్డ్ వల్ల కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బానోతు విజయ,సురబమ్మ, నాగలక్ష్మి,జ్యోతి,కోల నాగమణి, ఎడవెల్లి పద్మ,లక్ష్మీ తది తరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలుగు వెలుగు గరిడేపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 8**

మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999–2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గతంలో విద్యార్థులు గా ఉన్న మీరు మీ పిల్లలను కూడా క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతా రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి,దయాకర్ ,రామ్ రెడ్డి ప్రభాకర్, వెంకటమ్మ, రవీందర్ తోపాటు పూర్వ విద్యార్థిని విద్యార్థులు బాల సైదులు, వేణుగోపాల్,గొడుగు సైదులు, రామాంజనేయులు, నజీర్, సోనీ, జానీ, సరస్వతి, పావని, నాగమణి ,నాగేంద్ర, కైక, రజిని తదితరులు పాల్గొన్నారు



# నాగసముద్రంలో సమావేశం నిర్వహించిన ఆదివాసి సేన నాయకులు.

**జన్నారం 8 డిసెంబర్ తెలుగు వెలుగు**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని నాగసముద్రం గ్రామంలోఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కోవ దౌలత్ రావుఆధ్వర్యంలో ఆదివారం దండేపల్లి, జన్నారం, కాసిపేట, మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లో పలు ఆదివాసుల సమస్యల పై సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ సమావేశంలో ఆదివాసి లేదనుకుంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవదౌలత్ రావు ముకాశి, మడావివెంకటేష్, కాసిపేట మండల ఆదివాసి సేన అధ్యక్షుడు పెంద్రంశంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ దర్వ యశ్వంత్ రావ్, ఆదివాసీ సేన అధ్యక్షుడు జన్నారం మండల పెంద్రం శ్రీను,సేన నాయకులు దండేపల్లి మండల ప్రధాన కార్యదర్శి సేన కే జంగు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రేపు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యములో జరిగే ధర్నాను జయప్రదం చేద్దాం.

**బయ్యారం, డిసెంబర్ 9 (తెలుగు వెలుగు)**




కాంగ్రెస్ పార్టీ మ్యాని ఫెస్టోలో పెట్టిన విదంగా వికలాంగుల పింఛన్ ఆరు వేలకు వెంటనే పెంచాలని, 2016 ఆర్ పి డి చట్టములోని అంశాలన్ని వెంటనే అమలు చేయాలని, పెండింగులో ఉన్న పింఛఢ్లు అన్నీ వెంటనే శాంక్షన్ చేయాలని,సదరములో ఇరవై ఒక్క రకాల వికలాంగులకి సర్టిఫికెట్స్ ఇవ్వాలని,వికలాంగులకి ప్రత్యేక విద్యా పాలసీ ప్రవేశపెట్టాలని,జీ ఓ 34 ప్రకారం వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని,వికలాగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఇంకా ఇతర డిమాండ్ల సాధనకోసం ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యములో ఇందిరాపార్క్ దగ్గర రేపు జరిగే ధర్నాకు స్టేట్ లోని వికలాంగులంతా హాజరై జయప్రదం చేయాలని ఎన్ పి ఆర్ డి మాజీ రాష్ట్ర ఊపాధ్యక్షులు ఖాజా కోరినారు

# ఇందిరమ్మ కమిటీలకు అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం, 08 డిసెంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సిహ్మా పాల్గొని మాట్లాడుతూ. రేపటి నుంచి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం గ్రామ పంచాయితీ అధికారులు వెళ్లే సమయంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు కలిసి దగ్గరుండి చూసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందెల చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, ఎస్సి సేల్ మండల అధ్యక్షులు చిన్నోళ్ళ మల్లేశ్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నీలం వెంకటేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ దందా కు అడ్డు ఎప్పుడు?

## - హామీలు గాల్లో... లిక్కర్ గ్రామాల్లో

## - పాల లోడ్ కంటే వైన్స్ లోడే అధికం

**మహాదేవపూర్ డిసెంబర్ 8**

**తెలుగు వెలుగు**

జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండలం సూరారం అంబటి పెల్లి గ్రామాలకు మహాదేవ్ పూర్ వైన్స్ నుండి ఉదయాన్నే పాల వ్యాను బయలుదేరినట్టు లిక్కర్ వేసుకుని ఒక ఆటో ఇద్దరు ముగ్గురు మనుషులతో బయలుదేరుతుంది. ఎక్కడ కిరాణా షాపు కనిపించిన అక్కడ ఆగి ఆ కిరాణా షాపులో మద్యం వేస్తూ ఉంటారు. మండలంలోని ప్రతి గ్రామంలో నిత్యం జరుగుతున్న ఈ తంతు చూపరులను ఆశ్చర్యపరుస్తుంది. బ్రాండి షాపులో లభించాల్సిన కేఎఫ్ బీర్లు ఆ షాపులో లభించవు కానీ బెల్ట్ షాపులో లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేట్లతో విక్రయించడం జరుగుతుందని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలిసి కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. చెప్పేవాడికి చెవులు ఉండాలి కానీ వినే వాడికి జ్ఞానం ఎందుకు అన్నట్టు ఉంది ప్రస్తుత కాంగ్రెస్ వాగ్దానాలు, ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేజిక్కించుకునే కోసం బుర్రకథలు హరికథలు చెప్పి ప్రజలను గొర్రెలను చూసినట్టు చూసి అధికారం చేతికి




రాగానే ప్రజలకు ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి, అధికార పీఠం ప్రజలిస్తే మీరు చెలాయిస్తూ ప్రజల్ని ఇంకా మోసం చేస్తూనే ఉన్నారు అనడానికి ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి. మేము అధికారంలోకి వస్తే గ్రామాల్లో బెల్ట్ షాపులు బంద్ చేస్తాం అని ఎన్నికల ముందు గతంలో టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట సీఎం అయిన తర్వాత ఆ మాటను మరిచిపోయాడని గ్రామాల్లోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతూ ఉండడంతో యువత మద్యానికి బానిసై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జయశంకర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న, ఈ బెల్ట్ షాపుల దందాను సంబంధిత అధికారులు పట్టించుకోని అరికట్టాలని మహాదేవ్ పూర్ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మా మీద కోపంతో తెలంగాణ తల్లి రూపురేఖలు మాయం చేశాడు: కేటీఆర్

### ఈ నెల 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

### తెలంగాణ తల్లి రూపం మార్చడంపై కేటీఆర్ ఆగ్రహం

### రేపు తెలంగాణను కూడా మాయం చేస్తాడంటూ వ్యాఖ్యలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సిద్ధమవుతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ టీవీ చానల్ తో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మా మీద కోపంతో ఇవాళ తెలంగాణ తల్లి రూపురేఖలు మాయం చేశాడు... రేపు తెలంగాణను కూడా మాయం చేస్తాడు... అప్పుడు కూడా మేం మౌనంగా ఉండాలా? అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజల బతుకులు మార్చాలి కానీ, తెలంగాణ తల్లినే మార్చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిని దేవతలా చూసుకోవాలనే ఈ సమాజంలో... ప్రత్యేకించి తెలంగాణ తల్లిని పేదరాలిగా చూపించడం ఎంతవరకు సమంజసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇంత దిక్కుమాలిన మనస్తత్వం ఏంటి? అని విమర్శించారు.వారు పెడుతున్నది తెలంగాణ తల్లిని కాదు... కాంగ్రెస్ తల్లిని, ఢిల్లీ తల్లిని అని వ్యాఖ్యానించారు. అభయ హస్తంతో ఉన్న ఆ బొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పెట్టుకోవాలి కానీ, సచివాలయంలో పెట్టి తెలంగాణ తల్లి అంటే ఎలా? మెడ మీద తల ఉన్నవాడు ఎవడైనా అలా చేస్తాడా? అని మండిపడ్డారు. "ఆంధ్ర ప్రాంతం మద్రాసు నుంచి వేరుపడాలని పోరాటాలు జరిగిన నాడు ఆంధ్ర మాత ఉండేది. ఆ తర్వాత కాలంలో తెలంగాణ ప్రాంతంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగేటప్పుడు... మహాకవి దాశరథి, రావెళ్ల వెంకట రామారావు గారు తెలంగాణ తల్లి గురించి ప్రస్తావించారు.ఇక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలుగుతల్లి అన్నారు. తెలుగుతల్లి విగ్రహాలు ఇప్పుడెక్కడ ఉన్నాయి? తెలుగుతల్లి విగ్రహాలు రెండు చోట్ల మాత్రమే కనిపించేవి. ఒకటి సెక్రటేరియట్ ముందు, రెండోది మహబూబ్ నగర్ లో. మూడోది... తెలంగాణ ఉద్యమం వచ్చాక తిరుపతిలో ఏర్పాటు చేశారు. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. మరి తెలంగాణ కంటే పేద రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ మాత్రం ఘనంగా ఉండాలా...? అక్కడి తెలుగుతల్లి మాత్రం బంగారు కిరీటాలు, బంగారు నగలు ధరించి ఉండాలి... ఇక్కడ తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి భావదారిద్ర్యం వల్ల తెలంగాణ తల్లి ఒక పేదరాలిగా కనిపించాలా? ఇదేం దరిద్రపు ఆలోచనా విధానం? ఒక ముఖ్యమంత్రి తన సొంత రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా చెప్పుకుంటే అంతేకంటే భావదారిద్ర్యం ఇంకేదైనా ఉంటుందా? తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న పనికిమాలిన సలహా ఇచ్చిన పర్వెర్టెడ్ మేధావి ఎవరు... మేమా? మేం ఉద్యమంలో పాల్గొని, జైళ్లకు వెళ్లిన వాళ్లం... ఇదంతా చూస్తుంటే మాకు ఆవేశం రాదా? ఆ రోజు తుపాకీ పట్టుకుని మాపైకి వచ్చినోడు... ఇవాళ జాక్ పాట్ తో సీఎం అయ్యి... మొత్తం తెలంగాణ రూపురేఖలు మార్చేస్తా, తెలంగాణ తల్లిని మార్చేస్తా, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటున్నాడు. అంతా మా మీద కోపంతో చేస్తున్నాడు. తెలంగాణ సెంటిమెంట్ ఇప్పటికీ ప్రజల్లో బలంగానే ఉంది. ప్రజలకు అన్నీ తెలుసు" అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కాత్లే ఉత్తంకుమారుడి వివాహానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి.

**జన్నారం 8 డిసెంబర్( తెలుగు వెలుగు)**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన కాత్లే ఉత్తం కుమారుడు మనోజ్ వివాహానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి హాజరై .నూతన వధు వరులను ఆశీర్వాదించారు. ఈ వివాహ వేడుకలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మేడి దుర్గు పటేల్, మెస్రం మనోహర్, అర్క వసంత్ రావు,కొడప నగేష్ , కోట్నాక రాజేశ్వర్, ఖలీద్, మర్సుకొలతిరుపతి,పూర్క బాపు రావు, సునీల్ జాదవ్,మహేందర్ తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గ ఏడాది పాలనపై ప్రగతి నివేదిక విడుదల

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

**మానకొండూరు డిసెంబర్ 08**

**తెలుగు వెలుగు**



మానకొండూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఆదివారం నాటికి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి వివిధ శాఖ నుండి రూ. 360.02 కోట్ల నిధులు మంజూరు చేపించి,నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడిపించినట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ బడుగు,బలహీన వర్గాల,పేద ప్రజలకు ప్రభుత్వపరంగా ఎల్ఓసి లతో రూ. 3.06 కోట్లు,ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో రూ.7.03 కోట్లు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలతో రూ.5.37 కోట్లు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కు రూ.220 కోట్లు మంజూరు చేపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ఏడాది కాలంలోనే మంజూరు చేపిచ్చినట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం, మానకొండూరు,తిమ్మాపూర్, గన్నేరువరం,బెజ్జంకి,ఇల్లంతకుంట మండల ప్రజలు నమ్మకంతో తనను గెలిపించడంతోనే నియోజకవర్గ అభివృద్ధిని చేయగలిగాను అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడాది పాలనలో ఇంత అభివృద్ధి చేస్తే మరో నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గంలో బడుగు,బలహీన వర్గాల,పేద ప్రజలకు ప్రభుత్వపరంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# పోచారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

**ఇబ్రహీంపట్నం, 08 డిసెంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని పోచారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదిగ జాతి పెద్దలు యువకుల సమక్షంలో కమిటీ ఎన్నుకోవడం జరిగింది, పదవ తారీకు జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా పంది కళ్యాణ్, ఉపాధ్యక్షుడిగా గ్యారా యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కొరమోని భరత్, ప్రచార కార్యదర్శి ఈర్లపల్లి కిరణ్, కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, ప్రధాన సలహాదారు ఈర్లపల్లి జగన్,ను ఎన్నుకోవడం జరిగింది.. ఈ కమిటీ సభ్యులు అందరూ నియమ నిబంధనలు పాటించి ఎల్లప్పుడూ మన జాతి కోసం అహర్నిశలు కృషి చేసి అభివృద్ధి కోసం సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈర్ల పల్లి బాబులు, పంది మహేందర్, నరసింహ, శ్రీను, లింగం,నరేందర్ ,కిరణ్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ ఎన్నికలు అధ్యక్షునిగా భాదవత్ రవి ఏకగ్రీవ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, 08 డిసెంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం..2024, 2028 కాలానికి గాను నిర్వహించి న తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ ఎన్నికల్లో బి రవి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పర్యవేక్షకులుగా స్క్వాష్ రాకెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పి మురళీధరన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి రంగారెడ్డి జిల్లా డిఎస్డివో వెంకటేశ్వరరావు రావడం జరిగింది. అన్ని పోస్టులకు ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు బి రవి మాట్లాడుతూ. స్రాక్వ్ క్రీడను రాబోయే రోజుల్లో అసోసియేషన్ సభ్యుల సహకారంతో రాష్ట్రంలో విస్తృతంగా ప్రమోట్ ప్రమోట్ చేయాలని పాఠశాల స్థాయిలో కళాశాల స్థాయిలో కూడా ఈ క్రీడకు సంబంధించిన టాలెంట్ హంట్ నిర్వహించి ప్రతిభ గల స్క్వాష్ క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణను అసోసియేషన్ ద్వారా అందించి రాష్ట్రానికి దేశానికి ప్రాతినిధ్యం వహించేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.





# వర్షపు వరదల్లో వడ్లు కొట్టుకపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

## - జన్నారం మాజీ ఉపసర్పంచ్ జంగం రవి.

**జన్నారం 8 డిసెంబర్( తెలుగు వెలుగు)**

జన్నారం గ్రామ పంచాయతిలో ప్రభుత్వ హాస్పటల్ దగ్గర ఉన్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత రెండు రోజులుగ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు గుప్పలుగా పోసిన వరి ధాన్యం పూర్తిగా వరద పాలు అవుతుందని, వారి ధాన్యం వరదల్లో కొట్టుకపోయినా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జన్నారం తాజా మాజీ ఉపసర్పంచ్ జంగం రవి కోరారు. ఆదివారం తడిసిన ధాన్యన్ని సందర్శించిన జన్నారం తాజా మాజీ ఉప సర్పంచ్ జంగం రవి

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించే రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నప్పటికీ ఇంతవరకు ఏ అధికారి కూడ వచ్చి కనీసం చుసిన దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . అలాగే రైతులకు ఎంత నష్టం జరిగింది అనే అంచనా కూడా వేయలేకపోతున్నారని,. ఇక నైనా సంబంధిత అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెలించ కోరారు. ఇక ముందు ధాన్యన్ని తొందరగా కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని వెంటనే తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఘనంగా బొడ్రాయి, పోచమ్మ బోనాలు..

**తెలుగు వెలుగుడిసెంబర్ 8 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో,భూ లక్ష్మి,మహాలక్ష్మి,"బొడ్రాయి"ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్లతో,శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు.అదేవిధంగా బోనాలతో డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బొడ్రాయికి ప్రదక్షిణలు నిర్వహించారు.తమ పిల్లాపాపలను,పాడి పశువులను చల్లగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690